ప్రజాశక్తి

శుక్రవారం 16 ఆగస్టు 2024 8 పేజీలు

గుంటూరు

పల్నాడు

త్వరలో అమ్మకు వందనం అమలు

గుంటూరులో జెండా వందనం చేస్తున్న మంత్రి నారా లోకేష్

- ప్రజలకు స్వేచ్ఛ, ప్రశ్నించే హక్కులుంటాయి
- సూపర్ సిక్స్ పథకాలకు కట్టుబడి ఉన్నాం
- గుంటూరు ఛానల్ పొడిగింపు, విస్తరణ, ఆధునీకరణకు రూ.652 కోట్లు
- 15 శాతం వృద్ధిరేటు లక్ష్యంగా 100 రోజుల ప్రణాళిక
- స్వాతంత్ర్య దినోత్సవ సందేశాల్లో మంత్రులు నారా లోకేష్, నాదెండ్ల మనోహర్

నరసరావుపేటలో జెండా వందనం చేస్తున్న మంత్రి నాదెండ్ల మనోహర్

ప్రజాశక్తి-గుంటూరు జిల్లా ప్రతినిధి, పల్నాడు జిల్లా

జిల్లాలో ఒకటో తరగతి నుంచి 10వ తరగతి వరకు చదువుతున్న 2,95,542 మంది విద్యార్థులలో అర్హులైన విద్యార్థుల తల్లులకు అమ్మకు వందనం పథకంలో భాగంగా ఒక్కొక్కరికి రూ.15 వేలు అందిస్తామని రాష్ట్ర మానవవనరులు, ఐటిశాఖ మంత్రి నారా లోకేష్ చెప్పారు. గతంలో మాదిరిగా కాకుండా తమ ప్రభుత్వంలో ప్రజలు స్వేచ్ఛగా జీవించే హక్కు, ప్రశ్నించే హక్కు ఉంటాయని మంత్రి లోకేష్ స్పష్టం చేశారు. 15 శాతం వృద్ధి సాధనే లక్ష్యంగా 100 రోజుల ప్రణాళికను అమలు చేస్తామని రాష్ట్ర ఆహార, పౌర సరఫరాలు, వినియోగదారుల వ్యవహారాల శాఖ మంత్రి నాదెండ్ల మనోహర్ చెప్పారు. గురువారం గుంటూరు పోలీసు పరేడ్ గ్రౌండ్స్‌లో, పల్నాడు జిల్లా కేంద్రమైన నరసరావుపేటలోని డాక్టర్ కోడెల శివప్రసాదరావు క్రీడా ప్రాంగణాల్లో ఏర్పాటు చేసిన స్వాతంత్ర్య దినోత్సవాల్లో వారు పాల్గొన్నారు. గుంటూరులో జాతీయ జెండాను ఆవిష్కరించిన లోకేష్ పోలీసు గౌరవ వందనాన్ని స్వీకరించారు. అనంతరం ప్రజలను ఉద్దేశించి ఆయన మాట్లాడుతూ శాంతి, అహింసాయుతమైన పాలనను ప్రజలు కోరుకున్నారని అందుకోసం కూటమి ప్రభుత్వానికి పట్టం కట్టారని ఆయన అన్నారు. ప్రజా సంఘాలు, ప్రజలకు మాట్లాడే స్వేచ్ఛ, ప్రభుత్వాన్ని ప్రశ్నించే హక్కు కూడా ఇప్పుడు వచ్చిందన్నారు. చంద్రబాబు నాయుడు ప్రజలకు ఇచ్చిన హామీల అమలుకు ఎటువంటి

▶ 2లో

గుంటూరు వేడుకల్లో సాంస్కృతిక ప్రదర్శనలు

లోకేష్ పర్యటనలో డ్రోన్ కలకలం

ప్రజాశక్తి-గుంటూరు జిల్లా ప్రతినిధి : గుంటూరు పోలీస్ పెరేడ్ గ్రౌండ్లో గ్రౌండ్ కలకలం రేపింది. స్వాతంత్ర్య దినోత్సవాల్లో భాగంగా మంత్రి నారా లోకేష్ జాతీయ జెండా ఆవిష్కరణ అనంతరం ప్రసంగిస్తుండగా ఒక డ్రోన్‌ను ఒక యువతి ఎగుర వేసింది. వెంటనే పోలీసులు అయోమయానికి గురయ్యారు. ఈ డ్రోన్ ఎవరిదీ? లోకేష్ తరుపు వారిదా? లేక బయట వారిదా? అని కంగారుపడ్డారు. కొద్దిసేపటికే డ్రోన్‌ను ఆపరేట్ చేస్తున్న యువతిని గుర్తించారు. ఆమె బొల్లాపల్లి ఎఎస్ఐ శ్రీనివాస్ కుమార్తె నందిని అని, ఆమె ఒక యూట్యూబ్ ఛానల్ నిర్వహిస్తున్నట్టు విచారణలో తేలింది. హైసెక్యూరిటీ జోన్‌లో అనుమతి లేకుండా డ్రోన్ ఆపరేటర్ చేసిన నందిని చర్యను అధికారులు తొలుత సీరియస్‌గా తీసుకున్నారు. తరువాత మందలించి వదిలివేశారు.

అమృత యూనివర్సిటీలో విద్యార్థి ఆత్మహత్య

ప్రజాశక్తి - మంగళగిరి రూరల్

మంగళగిరి మండలం కురగల్లు గ్రామ పరిధిలో గల అమృత యూనివర్సిటీలో విద్యార్థి ఆత్మహత్య చేసుకున్న సంఘటన గురువారం వెలుగులోకి వచ్చింది. వర్సిటీలో రాజమండ్రికి చెందిన శశికాంత్ బీటెక్ (సిఇసి) రెండో సంవత్సరం చదువుతున్నాడు. విద్యార్థి హాస్టల్ రూమ్‌లో బుధవారం ఉరేసుకుని ఆత్మహత్యకు పాల్పడ్డాడు దీనిపై రూరల్ ఎస్సై మాట్లాడుతూ శశాంక్ ఫస్ట్ సెమిస్టర్‌లో గ్రేడ్ వన్ రాగా సెకండ్ సెమిస్టర్‌లో గ్రేడ్ 2 గా రావడంతో మనస్థాపానికి గురై ఆత్మహత్యకు పాల్పడినటుల భావిస్తున్నట్లు చెప్పారు. మార్కులు తగ్గినట్లు కుటుంబీకులకు ఫోన్ చేసి కూడా బాధపడినట్లు ప్రాథమిక విచారణలో తేలిందన్నారు. మృతుడు బుధవారం సైతం క్లాసులకు వెళ్లకుండా హాస్టల్ గడిలోనే ఉండి బాధపడ్డాడని, చివరికి ఉరేసుకుని ఉంటాడని చెప్పారు. విద్యార్థి తల్లిదండ్రులు, కాలేజీ యాజమాన్యం ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేశామన్నారు. ఇదిలా ఉండగా ఫీజు విషయమై ఆత్మహత్య చేసుకున్నట్లు ప్రచారమవుతున్నా నిర్ధారణ కాలేదు.

సాగర్ రెండు గేట్ల ద్వారా నీరు విడుదల

ప్రజాశక్తి - విజయపురిసౌత్

శ్రీశైలం నుండి నాగార్జునసాగర్ జలాశయానికి వరద ప్రవాహం కొనసాగుతుండడంతో సాగర్ ప్రాజెక్టు 2 క్రస్ట్ గేట్లను 5 అడుగుల మేర ఎత్తి 16,200 క్యూసెక్కుల నీటిని దిగువకు విడుదల చేస్తున్నారు. శ్రీశైలం జలాశయం నుండి సాగర్ జలాశయానికి 63,123 క్యూసెక్కుల వరద కొనసాగుతుంది. గురువారం ఉదయం 6 గంటలకు రెండు గేట్ల ద్వారా కొనసాగిన నీటి విడుదల వరద ప్రవాహం పెరగటంతో 7 గంటలకు మరో 2 గేట్లు మొత్తం 4 గేట్లను ఎత్తి 32,400 క్యూసెక్కుల నీటిని, తిరిగి ఉదయం 10 గంటలకు వరద ప్రవాహం పెరగటంతో మరో రెండు గేట్లను ఎత్తి మొత్తం 6 గేట్ల ద్వారా 48,600 క్యూసెక్కుల నీటిని విడుదల చేశారు. సాయంత్రం 6 గంటలకు వరద ప్రవాహం తగ్గుముఖం పట్టడంతో 4 గేట్లను మూసివేసి రెండు గేట్ల ద్వారానే నీటి విడుదలను కొనసాగిస్తున్నారు. డ్యామ్ పూర్తిస్థాయి నీటిమట్టం 590 అడుగులకు కాగా ప్రస్తుతం 590 అడుగుల వద్ద నీరు నిల్వవుంది. డ్యామ్ పూర్తిస్థాయి నీటి నిల్వ సామర్థ్యం 312 టీఎంసీలు కాగా ప్రస్తుతానికి 312.0450 టీఎంసీల నీరు నిల్వ ఉంది. జలవిద్యుత్ కేంద్రం ద్వారా విద్యుత్ ఉత్పత్తి చేపడుతూ 28,988 క్యూసెక్కుల నీటిని, కుడి కాల్వ ద్వారా 8023 క్యూసెక్కుల నీటిని, ఎడమ కాల్వద్వారా 7518 క్యూసెక్కుల నీటిని, ఎస్ఎల్‌బిసి ద్వారా 1800 క్యూసెక్కుల నీటిని, లోలేవల్ కెనాల్ ద్వారా 600 క్యూసెక్కుల నీటిని విడుదల చేస్తున్నారు. రిజర్వాయర్ నుండి మొత్తం 63,125 క్యూసెక్కుల నీటిని దిగువకు విడుదల చేస్తున్నారు.

ఐదుగురు గంజాయి విక్రేతలు అరెస్టు

ప్రజాశక్తి తెనాలి

స్వాధీనం చేసుకున్న సరుకుతో వివరాలు వెల్లడిస్తున్న సిఐ రమేష్‌బాబు

పట్టణ పోలీస్ స్టేషన్ పరిధిలో ఐదుగురు గంజాయి విక్రేతలను అరెస్టు చేసి వారి నుంచి 1.3 కిలోలం గంజాయిని పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. త్రీ టౌన్ సిఐ ఎస్ రమేష్‌బాబు వివరాల ప్రకారం.. 29వ వార్డు కుమార్ పంప్స్ కాలనీ శివారులో ఖాళీ స్థలంలో గంజాయి విక్రేతలు ఉన్నట్లు అందిన విశ్వసనీయ సమాచారంతో సీఐ రమేష్ బాబు, సిబ్బంది దాడి చేశారు. ఇద్దరు పారిపోగా ఐదుగుర్ని పోలీసులు పట్టుకున్నారు. వీరని నుండి 1.3 కిలోల గంజాయిని పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. పట్టుబడ్డ వారిలో చెంచుపేటకు చెందిన ముక్కామల సంజయ్, కటికల సాయికుమార్ అలియాస్ సాయి, మండల పరిధిలోని హాఫ్ పేట గ్రామానికి చెందిన చిక్కాల గిడియాస్ అలియాస్ సన్ని, వేమూరు మండలం జంపనికి చెందిన వెంకట సుబ్రహ్మణ్య సాయిలోహిత్ అలియాస్ లోహిత్, పట్టణంలోని చంద్రబాబు నాయుడు కాలనీకి చెందిన షేక్ అబ్దుల్ రెహమాన్ అలియాస్ హన్ను ఉన్నారు. ముక్కామల సంజయ్, కటికల సాయికుమార్ కలిసి విజయవాడలోని ఒక వ్యక్తి వద్ద కిలోన్నర గంజాయిని రూ.18 వేలకు కొనుగోలు చేసి చిన్న ప్యాకెట్లుగా చేసి విక్రయించి సొమ్ము చేసుకుంటున్నట్లు చెప్పారు. కార్యక్రమంలో ఎఎస్ఐ రమేష్‌బాబు, కానిస్టేబుల్స్ పి.మురళి, డి.సురేష్, జి.నరేంద్ర పాల్గొన్నారు.

టిడిపిలోకి వైసిపి కౌన్సిలర్లు

ప్రజాశక్తి-మాచర్ల

స్థానిక నెహ్రూనగర్‌లోని టిడిపి కార్యాలయంలో పలువురు కౌన్సిలర్లు గురువారం విలేకర్లతో మాట్లాడారు. ఎమ్మెల్యే జూలకంటి బ్రహ్మారెడ్డి నాయకత్వంలో పట్టణ అభివృద్ధి కోసం తాము టిడిపిలో చేరుతున్నట్లు చెప్పారు. బ్రహ్మారెడ్డి వెనుక నడవాలని ఇప్పటి వరకు 15 మంది కౌన్సిలర్లు వైసిపిని వీడి టిడీపిలో చేరామని, మరికొందరు చేరటానికి సిద్ధంగా ఉన్నారని అన్నారు. సమావేశంలో టిడిపి నాయకులు ఎనుముల కేశవరెడ్డి, మదార్ సాహెబ్ పాల్గొన్నారు.

మున్సిపల్ ఉపాధ్యాయుల సమస్యలు పరిష్కరించాలి: యుటిఎఫ్

ప్రజాశక్తి - పల్నాడు జిల్లా : మున్సిపల్ పాఠశాలల్లో పనిచేస్తున్న ఉపాధ్యాయుల సమస్యలు ఏళ్ల తరబడి అపరిష్కృతంగా ఉన్నాయని ఆ వాటిని వెంటనే పరిష్కరించాలని యుటిఎఫ్ పల్నాడు జిల్లా అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు పి.ప్రేమ్‌కుమార్ డిమాండ్ చేశారు. నరసరావుపేట మున్సిపల్ పాఠశాలలో పనిచేస్తున్న ఉపాధ్యాయుల సమావేశం స్థానిక యుటిఎఫ్ జిల్లా కార్యాలయంలో మున్సిపల్ శాఖ అధ్యక్షులు ఓ.కోటేశ్వరరావు అధ్యక్షతన నిర్వహించారు. ఈ సందర్భంగా పలువురు మున్సిపల్ ఉపాధ్యాయులు మాట్లాడుతూ ఏళ్ల తరబడి పదోన్నతులు బదిలీలు లేవని, పట్టణీకరణ నేపథ్యంలో పెరిగిన విద్యార్థుల సంఖ్యకు అనుగుణంగా ఉపాధ్యాయులు లేక పనిభారం పెరిగిందన్నారు. జీవో నెం.117 ద్వారా జరగనున్న పని సర్దుబాటులో మున్సిపల్ ఉపాధ్యాయులను మున్సిపల్ పాఠశాలలకే కేటాయించాలని పీఎఫ్ ఖాతాలు తెరవాలన్నారు. ముఖ్య అతిథి హాజరైన జిల్లా అధ్యక్షులు పి.ప్రేమ్ కుమార్, జి.విజయ సారథిలు మాట్లాడుతూ 2022 జూన్‌లో విడుదల చేసిన జీవో నెం.84 ద్వారా మున్సిపల్ పాఠశాలలోని ఉపాధ్యాయులను పాఠశాల విద్యాశాఖ పరిధిలోకి తీసుకువచ్చారని, ఇది కేవలం పర్యవేక్షణకు మాత్రమే తప్ప విలీనం కాదన్నారు. సర్వీస్ నిబంధనలు లేవన్న సాకుతో దశాబ్దాలపైగా మున్సిపల్ ఉపాధ్యాయులు నియామకాలకు పదోన్నతులకు నోచుకోలేదన్నారు. ఒకవైపు జిల్లా పరిషత్ యాజమాన్యం ఉపాధ్యాయులకు పదోన్నతులు వద్దు అంటున్న వారికి నెలవారి పదోన్నతులు ఇచ్చారని వీరికి అదే ప్రభుత్వం సర్వీస్ నిబంధనలు లేవంటున్నారన్నారు. ఉపాధ్యాయుల పదోన్నతి విషయంలో అనుభవం ప్రాతిపదికన గ్రేడ్ టీచర్లు, భాషా పండితులకు న్యాయం చేస్తూ కోర్టు తీర్పు ఇచ్చినా మున్సిపల్ పాఠశాల విద్య పదోన్నతులు ఇవ్వడం లేదన్నారు. అనంతరం యుటిఎఫ్ జిల్లా కార్యాలయం వద్ద నుండి జిల్లా విద్యాశాఖ అధికారి కార్యాలయం వరకు ర్యాలీ నిర్వహించారు. జిల్లా విద్యాశాఖ అధికారితో చర్చలు జరిపారు. సమస్యలు పరిష్కరించాలని కోరుతూ వినతిపత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో యుటిఎఫ్ జిల్లా సహాధ్యక్షులు మోహనరావు, మున్సిపల్ కన్వీనర్ కె. తిరుపతి స్వామి, జిల్లా కార్యదర్శిలు ఉషా శౌరి రాణి, ఆంజనేయులు, ఎం.సులేఖ, నాగ శిరోమణి,ఓ సాంబయ్య, రాష్ట్ర కౌన్సిలర్ ఎన్. సుందరరావు, అకిబ్, రాము, సునీత మీరాభి పాల్గొన్నారు.

సమస్యలుంటే భయపడకుండా చెప్పండి

ప్రజాశక్తి - విజయపురిసౌత్ : ఎలాంటి సమస్యలను తమకు నిర్భయంగా చెప్పాలని మాచర్ల రూరల్ సిఐ ఎస్‌కె.నఫీజ్ భాష అన్నారు. గురువారం ఆయన వెల్దుర్తి ఎస్ఐ ఎం.సత్యనారాయణతో కలిసి మండలంలోని సమస్యాత్మక గ్రామమైన కొత్త పులారెడ్డి గూడెంలో పర్యటించారు. ఆ గ్రామంలో సమస్యల గురించి పెద్దలతో మాట్లాడారు.

మువ్వన్నెల జెండాకు వందనాలు

ప్రజాశక్తి - పల్నాడు జిల్లా విలేకర్లు

స్వాతంత్ర్య దినోత్సవాలు పల్నాడు జిల్లాలో ఘనంగా నిర్వహించారు. ఇందులో భాగంగా **చిలకలూరిపేట** పట్టణంలోని పలుచోట్ల జెండాలను ఎమ్మెల్యే పత్తిపాటి పుల్లారావు ఎగురవేశారు. ఎదరో తమ జీవితాలు త్యాగం చేసిన సాధించిన స్వాతంత్ర్యాన్ని మనం అనుభిస్తున్నామని గుర్తు చేశారు. దేశాన్ని కాపాడుతున్న సైనికులను, అన్నం పెడుతున్న రైతులను ప్రతిఒక్కరూ గౌరవించాలన్నారు. చిలకలూరిపేట మున్సిపాలిటీని, నియోజకవర్గాన్ని అన్నివిధాలుగా అభివృద్ధి పథంలో ముందుకు తీసుకెళ్ళామన్నారు. వాహన రాకపోలకు ఇబ్బందుల్లేకుండా పట్టణంలో ఆక్రమణల తొలగింపును ప్రారంభించామని, ముందుగా వార్డుల్లో ఆక్రమణల తొలగింపును చేపట్టామని చెప్పారు. ఎవరి పొట్టా కొట్టడంలేదని, ఎవరిని నష్టపరచడం లేదని, ఎవరిని ఇబ్బందిపెట్టడం లేదని, అందరూ సహకరించాలని కోరారు. **వినుకొండ** తహశీల్దార్ కార్యాలయ ఆవరణలో జాతీయ జెండును ఎమ్మెల్యే జీవీ ఆంజనేయులు ఎగురవేశారు. ఎన్ఎస్‌పి గురుకుల పాఠశాల, ప్రభుత్వ ఆసుపత్రి, కాకతీయ సేవా సమితి గృహంలోనూ జెండాలను ఎమ్మెల్యే ఎగరేశారు. మాజీ ఎమ్మెల్యే మక్కెన మల్లికార్జునరావు, తహశీల్దార్ సురేష్ నాయక్, ఎంఇఒ జాఫుల్ల ఖాన్, పట్టణ ఎస్ఐ కె.స్వర్ణలత పాల్గొన్నారు. గీతాంజలి రెసిడెన్సియల్ స్కూల్‌లో వేడుకలకు ముఖ్యఅతిథిగా ఎమ్మెల్యే హాజరయ్యారు. చిన్నారులు ప్రదర్శించిన పలు దేశ భక్తి, సాంస్కృతిక కార్యక్రమాలు అభినందించారు. కరస్పాండంట్ వైఎల్ కిషోర్, ప్రిన్సిపాల్ టి.కృష్ణవేణి, పాల్గొన్నారు. వైసిపి కార్యాలయంలో జెండాను మాజీ ఎమ్మెల్యే బొల్లా బ్రహ్మనాయుడు ఎగురవేశారు. ప్రస్తుత ప్రభుత్వ వైఖరి ప్రజల స్వేచ్ఛ స్వాతంత్ర్యాలను హరించే విధంగా ఉందని విమర్శలు చేశారు. గీతమ్స్ హైస్కూల్లో జెండాను పాఠశాల కరస్పాండెంట్ మాలపాటి కోటిరెడ్డి ఎగురవేశారు. డైరెక్టర్లు, ప్రిన్సిపల్స్, ఉపాధ్యాయులు పాల్గొన్నారు. **మాచర్ల** మున్సిపల్, తహశీల్దార్, మండల పరిషత్ కార్యాలయాలు, జెడ్‌పి బాలికల, బాలుర పాఠశాలల్లో జాతీయ జెండాలను ఎమ్మెల్యే జూలకంటి బ్రహ్మారెడ్డి ఎగురవేశారు. జాతీయ నేతల చిత్రపటాలకు పూలమాలలేసి నివాళులర్పించారు. మన స్వేచ్ఛ, హక్కుల కోసం పోరాడిన స్వాతంత్ర్య సమరయోధుల త్యాగాలను ఎల్లప్పుడూ స్మరించుకోవాలన్నారు. మున్సిపల్ చైర్మన్ ఏసోబు, కమిషనర్ డి.వెంకటదాసు, తహశీల్దార్ జియా ఉల్ హక్, ఎంపిడిఒ సరోజని, ఎంఇఒ కాంతారావు, ఆర్ఐ శ్రీనివాస్, హెచ్‌ఎంలు షేక్ సకీనా, గంగధరరావు, కౌన్సిలర్లు, టిడిపి నాయకులు పాల్గొన్నారు. పలు ప్రభుత్వ కార్యాలయాల్లో జాతీయ జెండాలను అర్బన్ సిఐ ప్రభాకర్‌రావు, రూరల్ సిఐ షేక్ నఫీజ్‌బాషా, సబ్ రిజిస్ట్రార్ పి.ప్రశాంతి ఎగురవేశారు. మండల కేంద్రమైన **వెల్దుర్తి**లోని హారిక హైస్కూల్‌లో వేడుకలకు ఎమ్మెల్యే బ్రహ్మారెడ్డి ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. 200 మీటర్ల జాతీయ పతాక ర్యాలీని ప్రారంభించారు. ఈ కార్యక్రమం ఏర్పాటు చేసిన విద్యాసంస్థల అధినేత హారికకు అభినందనలు తెలిపారు. తహశీల్దార్ రాజశేఖర్ నాయక్, ఉపాధ్యాయులు, స్థానికులు పాల్గొన్నారు. నియోజకవర్గ కేంద్రమైన **పెదకూరపాడు**లోని జెడ్‌పి పాఠశాల, తహశల్దార్ కార్యాలయాల్లో జాతీయ జెండాలను ఎమ్మెల్యే భాష్యం ప్రవీణ్ ఎగురవేశారు. ఉత్తమ ప్రతిభను కనబరిచిన విద్యార్థులకు నగదు పురస్కారాలను ఎమ్మెల్యే ప్రదానం చేశారు. మధ్యాహ్న భోజన ప్లేట్లు పంపిణీ చేయడంతోపాటు స్పోర్ట్స్ కిట్‌లను ఎమ్మెల్యే అందించారు. జెడ్పీ హైస్కూల్ అభివృద్ధికి తక్షణ సాయంగా రూ.లక్ష వ్యక్తిగత సాయాన్ని ప్రకటించారు. స్వాతంత్ర్య సమరయోధుల జీవిత చరిత్రలను విద్యార్థులు తెలుసుకోవాలన్నారు. పత్రికల్లో ప్రతిరోజూ వచ్చే ప్రధాన విషయాలను విద్యార్థులకు వివరించడం ద్వారా సమాజం పట్ల వారిలో అవగాహన పెంచాలని ఉపాధ్యాయులకు సూచించారు. ప్రజల వ్యక్తిగత సంపాదనలో 10 శాతం పాఠశాలలు, ఆశ్రమాలు, సమాజహితం కోసం సాయం చేయాలని పిలుపునిచ్చారు. మాజీ ఎంపీపీ గల్లా బాబురావు రూ.25 వేలను పాఠశాల అభివృద్ధికి ప్రకటించారు. తహసిల్దార్ డానీయేలు, హెచ్‌ఎం కె.వెంకటరమణ, టిడిపి నాయకులు పాల్గొన్నారు. మండలంలోని గారపాడు, తాళ్లూరు జెడ్‌పి పాఠశాలల్లో మాగులూరి ఫౌండేషన్ ఆధ్వర్యంలో వక్తృత్వ పోటీలు నిర్వహించి విజేతలకు డిక్షనరీలు బహుమతులుగా



ప్రదానం చేశారు. కాశిపాడుకు చెందిన ప్రతిభావంతులైన విద్యార్థులకు జనసేన ఫౌండేషన్ అధ్యక్షులు మల్లెల రమేష్ నగదు ప్రోత్సాహకాన్ని అందించారు. తాళ్లూరుకు చెందిన మల్లవరపు ఆరోగ్య రాజు మెరిట్ విద్యార్థులకు నగదు ప్రోత్సాకాన్ని అందించారు. పదవ తరగతి సబ్జెక్టులలో 90 శాతం మార్కుల సాధించిన వారికి ఆ పాఠశాల ఉపాధ్యాయులు కూడా ప్రైజ్ మనీ అందించారు. **సత్తెనపల్లి** పట్టణం, మండలంలోని ప్రైవేటు కార్యాలయాల్లో వేడుకలు జరిగాయి. జాతీయ జెండాలను తహశీల్దార్ కె.ఎస్ చక్రవర్తి, డీఎస్పీ జి.గురునాథ్‌బాబు, ఏవో శ్రీధర్‌రెడ్డి వ్యవసాయ మార్కెట్ యార్డు కార్యదర్శి కె.శివారెడ్డి, ఎంపిపి జైబునబీ ఎగురవేశారు. రైల్వే స్టేషన్ వద్ద ఆటో వర్కర్స్ యూనియన్ ఆధ్వర్యంలో స్వాతంత్ర్య దినోత్సవాలు నిర్వహించగా జెండాను గుంటూరు మాజీ మేయర్ కన్నా నాగరాజు ఎగురవేశారు. మున్సిపల్ మాజీ చైర్మన్ ఏలినేడి రామస్వామి, బుడగాలా సుబ్బారావు ఉన్నారు.

(మొదటి పేజీ తరువాయి)

కండిషన్లులేవన్నారు. సూపర్ సిక్స్ పథకాలకు కట్టుబడి ఉన్నామని తెలిపారు. ఇందులో భాగంగానే మెగా డిఎస్‌సి నోటీఫికేషన్ ఇచ్చామని, పింఛన్ల పెంపు, అన్న క్యాంటిన్లు ప్రారంభం, 18నుంచి 59 ఏళ్లమహిళలకు రూ.1500 పంపిణీ చేస్తామన్నారు. విద్యార్థుల తల్లులకు రూ.15 వేలు, రైతులకు రూ.20 వేలు అందిస్తామన్నారు. 20 లక్షల మంది ఉద్యోగ అవకాశాలు కల్పిస్తామన్నారు. అలాగే ఇచ్చిన హామీ మేరకు ఉచిత ఇసుకను అందిస్తున్నామని అన్నారు. పరిశ్రమల ప్రోత్సహాక పాలసీ క్రింద జిల్లాలో 263 యూనిట్లకు రాయితీలు అందించామన్నారు. పీఎంఈజీపీ క్రింద 41 యూనిట్లకు సబ్సీడీలు అందిస్తున్నామన్నారు. తెనాలిలో డాల్ మిల్ క్లస్టర్, మంగళగిరిలో జెమ్స్ జ్యూయలరీ క్లస్టర్ పార్క్, వీవర్స్ ఫౌండేషన్ క్లస్టర్ ఏర్పాటు చేస్తామన్నారు. చేనేత రంగానికి కూడ పూర్వ వైభవం తీసుకువస్తామన్నారు. నల్లపాడు ఎంబీటీఎస్ గవర్నమెంట్ పాలిటెక్నిక్ కళాశాలలో స్కిల్ డెవలప్మెంట్ ఎక్సటెన్షన్ సెంటరు ఏర్పాటు చేయబోతున్నామన్నారు. జలవనరుల శాఖ ద్వారా ఖరీఫ్ సీజన్ లో 2 లక్షల ఎకరాలకు 24 టీఎంసీ ల సాగు నీరు అందించేందుకు ప్రణాళిక సిద్ధం చేశామన్నారు. గుంటూరు ఛానల్ ఆధునీకరణ పనుల కోసం రూ.652 కోట్లు నిధులు మంజూరు చేశామని, 9 లిఫ్ట్ ఇరిగేషన్ ప్రాజెక్టులు పూర్తి చేయాలన్న లక్ష్యంగా పెట్టుకున్నామన్నారు. గుంటూరు మెడికల్ కళాశాలలో రూ. 40 కోట్ల నిర్మాణ పనులు జరుగుతున్నాయన్నారు. మంగళగిరి ఎయిమ్స్ లో అన్ని మౌలిక సదుపాయాలు కల్పిస్తామన్నారు. ఉపాధి హామీ పథకం వేతనదారులకు రూ. 52 కోట్లు లబ్ధి అందించామన్నారు. పంచాయతీరాజ్‌శాఖ ద్వారా రూ.115 కోట్ల రూపాయిల అంచనా విలువతో 378 కిమీ రోడ్ల నిర్మాణ పనులు పురోగతిలో ఉన్నాయన్నారు. రూరల్ వాటర్ స్కీం జల్ జీవన్ మిషన్ ద్వారా అన్ని గ్రామాలకు ఇంటింటికి కుళాయి ద్వారా సురక్షితమైన త్రాగునీరు అందిస్తామన్నారు. ఆర్ అండ్ బీ ద్వారా రూ. 248 కోట్లతో 232 కీమీ రోడ్లు వేస్తున్నామన్నారు. మున్సిపల్ శాఖ ద్వారా

త్వరలో అమ్మకు వందనం అమలు

జిల్లాలో 14 ప్రాంతాల్లో అన్న క్యాంటీన్లు కూడ ప్రారంభిస్తున్నామన్నారు. మున్సిపాల్టీ పరిధిలో నీటి కొరత లేకుండా చర్యలు తీసుకుంటున్నామన్నారు. గుంటూరు నగరపాలక సంస్థలో రూ.903 కోట్లతో మంజూరు చేసిన అండర్ గ్రౌండ్ డ్రైనేజీ పనులు త్వరలోనే పూర్తి చేయటం జరుగుతుందన్నారు. మంగళగిరి, తాడేపల్లి నగరపాలక సంస్థ పరిధిలో అండర్ గ్రౌండ్ డ్రైనేజీ ఏర్పాటుతో పాటు 24 గంటలు నీరు అందించే పథకాన్ని రూపొందిస్తున్నామన్నారు. గుంటూరు నగరపాలక సంస్థ పరిధిలో ట్రాఫిక్ సమస్య లేకుండా చర్యలు తీసుకుంటామన్నారు. విద్యుత్ శాఖ ద్వారా వ్యవసాయానికి పగలు 9 గంటలు నాణ్యమైన విద్యుత్ ను అందిస్తున్నామన్నారు. ఎస్సీ,ఎస్టీ సోదరులకు 200 యూనిట్లు ప్రతి నెల ఉచితంగా విద్యుత్ అందిస్తున్నామన్నారు. సీఆర్డీఏలో ఆగిపోయిన అమరావతి పనులు వేగంగా మళ్ళి ప్రారంభిస్తామని, పెండింగ్ లో ఉన్న రైల్వే ప్రాజెక్టులను యుద్ధప్రాతిపదికన పూర్తి చేస్తామన్నారు. గంజాయి డ్రగ్స్ ఫ్రీ రాష్ట్రంగా తయారు చేసే బాధ్యత తీసుకుంటామన్నారు. జిల్లా కలెక్టర్ ఎస్ నాగలక్ష్మీ, ఐజీ సర్వశ్రేష్టి త్రిపాఠి, జిల్లా ఎస్పీ సతీష్ కుమార్, శాసనమండలి సభ్యులు పంచుమర్తి అనురాధ, కెఎస్ లక్ష్మణరావు, చంద్రగిరి ఏసురత్నం, ఎమ్మెల్యేలు గల్లా మాధవి, నసీర్ అహ్మద్, బూర్ల రామాంజనేయులు, తెనాలి శ్రావణ్ కుమార్, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

15 శాతం వార్షిక వృద్ధి రేటు లక్ష్యంగా జిల్లాలో 100 రోజుల ప్రణాళికలను అమలు చేయనున్నామని రాష్ట్ర ఆహార, పౌర సరఫరాలు, వినియోగదారుల వ్యవహారాల శాఖ మంత్రి నాదెండ్ల మనోహర్ చెప్పారు. అక్టోబరు 02 నుంచి 100 రోజుల ప్రణాళిక అమలవుతుందన్నారు. పల్నాడు జిల్లా కేంద్రం నరసరావుపేట పట్టణం సత్తెనపల్లి రోడ్డులో గల డాక్టర్ కోడెల శివప్రసాదరావు క్రీడా ప్రాంగణంలో గురువారం 78 వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు అట్టహాసంగా జరిగాయి. రాష్ట్ర ఆహార, పౌర సరఫరాలు, వినియోగదారుల వ్యవహారాల శాఖ మంత్రి నాదెండ్ల మనోహర్ జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. పోలీసు, ఎన్‌సిసి దళాల గౌరవ వందనం స్వీకరించారు. జిల్లా కలెక్టర్ పి.అరుణ్ బాబు, ఎస్పీ కె.శ్రీనివాసరావులతో కలిసి ప్రత్యేక వాహనంలో క్రీడా ప్రాంగణం పరిశీలనలో పాల్గొన్నారు. ప్రత్యేకంగా ఆహ్వానించిన స్వాతంత్ర్య సమరయోధుల కుటుంబ సభ్యులను ఆత్మీయంగా పలకరించి సన్మానించారు. వ్యవసాయ అనుబంధ శాఖలు, గ్రామీణాభివద్ధి శాఖ, విద్యా శాఖ, పంచాయతీ రాజ్ శాఖ, పౌర సరఫరాల శాఖ, మహిళాభివృద్ధి, శిశు సంక్షేమం, గృహ నిర్మాణ సంస్థ, వైద్యాఆరోగ్యం, సాంఘిక సంక్షేమం, అటవీ శాఖల శకటాల ప్రదర్శనను ఆసక్తిగా తిలకించారు. దేశభక్తి గీతాలకు పాఠశాలల విద్యార్థులు సాంస్కృతిక నత్య ప్రదర్శనను వీక్షించారు. అనంతరం ఉత్తమ సాంస్కతిక ప్రదర్శనలు, ఉత్తమ శకటాలు, ఉత్తమ స్టాళ్లు, విధి నిర్వహణలో ఉత్తమ ప్రతిభ కనబర్చిన ఉద్యోగులకు ప్రశంసా పత్రాలను అందజేశారు. 43 మంది జిల్లా స్థాయి అధికారులు, 225 మంది ఇతర అధికారులు కలిపి మొత్తం 268 మంది ఉద్యోగులకు మంత్రి ప్రశంసా పత్రాలు అందజేశారు. వివిధ శాఖలు ఏర్పాటు చేసిన స్టాళ్లను పరిశీలించారు. తొలుత తన ప్రసంగంలో జిల్లా నుంచి స్వాతంత్ర్య పోరాటంలో పాల్గొన్న పుల్లరి హనుమంతును స్మరించుకున్నారు. శాఖల వారీగా జిల్లా పురోభివృద్ధిపై మాట్లాడారు. కార్యక్రమంలో ఎంపీ లావు శ్రీకృష్ణ దేవరాయలు, ఎమ్మెల్యే చదలవాడ అరవిందబాబు, జెసి సూరజ్ ధనుంజయ్, డీఆర్వో వినాయకం, జిల్లా స్థాయి అధికారులు, ఇతర ప్రజా ప్రతినిధులు విద్యార్థులు,ప్రజలు పాల్గొన్నారు. ఇదిలా ఉండగా వేడుకలలో శాఖల వారీగా శకటాల ప్రదర్శన, స్టాల్స్ ప్రదర్శనలో శకటాల విబాగంలో మహిళా మరియు శిశు సంక్షేమ శాఖ ప్రథమ బహుమతి, ద్వితీయ బహుమతి వ్యవసాయ మరియు అనుబంధ సంస్థలు, తృతీయ బహుమతి గృహ నిర్మాణ శాఖలు పొందాయి. స్థాల్స్ ఏర్పాటులో వ్యవసాయ శాఖ ప్రథమ బహుమతితో, ద్వితీయ బహుమతి డ్వామా, శాఖ, తృతీయ బహుమతి జిల్లా గ్రామీణాభివృద్ధి శాఖలు పొందాయి.

జిల్లాలో ఘనంగా జెండాపండగ

ప్రజాశక్తి - ఎఎన్‌యు

నేడు భారతదేశ స్వేచ్ఛా వాతావరణంలో మనగలగుతుందంటే దానికి ఎందరో మహానుభావుల త్యాగఫలం ఉందని ఏఎన్యూ ఇన్చార్జి వైస్ ఛాన్సలర్ ప్రొఫెసర్ కంచర్ల గంగాధరరావు పేర్కొన్నారు. గురువారం 78వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయంలోని పరిపాలనా భవనం వద్ద నిరాడంబరంగా జరిగాయి. ఈ వేడుకలకు హాజరైన వీసి జాతీయ జెండాను ఎగరవేసి అందరికీ శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా ఆయన సందేశం ఇస్తూ ఎన్నో ఏళ్ల స్వాతంత్ర కష్టాలను అనేక సంఘటనల ద్వారా సాధించుకున్నామని దీనికి సిపాయిల తిరుగుబాటు, క్విట్ ఇండియా మూవ్మెంట్, మహాత్మా గాంధీ సహాయ నిరాకరణ, జలియన్ వాలాబాగ్ వంటివి ఎన్నో ఘటనలు మనకు చరిత్రలో నిలిచిపోతున్నాయని పేర్కొన్నారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు అమలు చేస్తున్న సంక్షేమ కార్యక్రమాలతో ఆయా వర్గాల అభ్యున్నతి సాధ్యపడుతుందని సూచించారు. ఆంధ్రప్రదేశ్ నూతన రాజధానిగా అవతరిస్తున్న అమరావతి నిర్మాణం ద్వారా ఎన్నో ఉపాధి అవకాశాలు వచ్చే అవకాశాలు ఉన్నాయని పేర్కొన్నారు. వేడుకల్లో ఇన్చార్జి రెక్టర్ ప్రొఫెసర్ కె. రత్న షీలా మణి, ఇన్చార్జి రిజిస్ట్రార్ ప్రొఫెసర్ జి. సింహాచలం, డైరెక్టర్లు, కోఆర్డినేటర్లు, విభాగాధిపతులు పాల్గొన్నారు.

ప్రజాశక్తి - ప్రత్తిపాడు

ప్రత్తిపాడు మండలంలోని తుమ్మల పాలెంలోని శ్రీ మిట్టపల్లి గ్రూప్ ఆఫ్ కళాశాలలో “78” వ స్వాతంత్ర దినోత్సవ వేడుకలు, కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ ఎస్.గోపి కృష్ణ పర్యవేక్షణలో ఘనంగా నిర్వహించరు. ఈ వేడుకలకు ముఖ్య అతిధిగా కళాశాలల సెక్రటరీ ఎం.బి.వి. సత్యనారాయణ జాతీయ జెండాను ఆవిష్క రించి గౌరవ వందనం చేశారు. వేడుకలలో వివిధ విభాగా ధిపతులు, కళాశాల ఏ ఒ సి.హెచ్. శ్రీనివాస రావు, కళాశాల ఎన్.ఎస్.ఎస్ విభాగాధిపతులు యం సుజన్ కుమార్, పిజికాల్ డైరెక్టర్ సిహెచ్ బాబు పాల్గొన్నారు.

ప్రజాశక్తి -ప్రత్తిపాడు

స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా బయోస్టాడ్ పురుగు మందుల కంపెనీ అర్ ఎం నాగభూషణం తిక్కిరెడ్డిపాలెం జడ్పి హైస్కూల్‌లో 10వ తరగతిలో మెరిట్ సాధించిన 10మంది విద్యార్థులకు రూ.2500 చొప్పున నగదు అందజేశారు. కార్యక్రమంలో కంపెనీ ప్రతినిధులు బాలకృష్ణ, డీలర్ మల్లికార్జున, ఏ. వాసు ప్రధానోపాధ్యాయులు కొండేపాటి వెంకటేశ్వరరావు పాల్గొన్నారు.

ప్రజాశక్తి - మేడికొండూరు : తాసిల్దార్ కార్యాలయంలో బి .పద్మనాభుడు జాతీయ జెండాను ఎగరవేశారు, ఎంపీడీవో ప్రభాకర్ రావు, పోలీస్ స్టేషన్లో సీఐ దార్ల జయకుమార్, ఇంటెల్ పబ్లిక్ స్కూల్లో స్కూల్ డైరెక్టర్ కె విజయ్ కుమార్, ఆపిల్ స్కూల్లో ప్రిన్సిపల్ ఎం అజయ్ కుమార్ లు జాతీయ జెండాలను ఎగరవేశారు.

తాడేపల్లి అధికారులకు ప్రశంసా పత్రాలు

ప్రజాశక్తి-తాడేపల్లి : తాడేపల్లి సిఐ కల్యాణరాజు స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా మంత్రి లోకేష్ చేతుల మీదుగా ప్రశంసా పత్రం అందుకున్నారు. తాడేపల్లిలో విధులు సక్రమంగా నిర్వర్తించినందుకు ఈ గౌరవం దక్కిందని సిఐ తెలిపారు. అలాగే ప్రకాష్‌నగర్ పట్టణ ప్రాథమిక కేంద్రంలో సేవలందిస్తున్న డాక్టర్ ఆర్.మానస మంజరి ప్రశంసా పత్రం అందుకున్నారు. ఈ సందర్భంగా జిల్లా ఉన్నతాధికారులకు ధన్యవాదాలు తెలిపారు.

వీల్‌ఛైర్ బహూకరణ

ప్రజాశక్తి-తాడేపల్లి : కృష్ణాజిల్లా మంటాడ గ్రామానికి చెందిన ఎ.జగన్‌మోహన్‌రావుకు స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా వీల్‌ఛైర్ గురువారం అందజేశారు. ఉండవల్లి మాజీ ఎంపిటిసి యు.సూర్యనారాయణ, జనసేన టి.కమలాకర్ ఆర్థిక సాయంతో వీల్‌చైర్ అందజేసినట్లు వారు తెలిపారు.

ప్రజాశక్తి - మంగళగిరి రూరల్

విద్యార్థులకు సరైన ప్రోత్సాహకం ఉంటే ఉన్నత శిఖరాలను చేరుకుంటారని గ్లోబల్ కన్సల్టెన్సీ సంస్థ అధినేత ఉయ్యూరు ఫణీంద్ర అన్నారు. 78వ స్వాతంత్ర్య దినోత్సవాన్ని పురస్కరించుకుని గురువారం 10వ తరగతిలో అత్యధిక మార్కులు సాధించిన మంగళగిరి పరిధి నిడమర్రు గ్రామానికి చెందిన మండెపూడి యస్వంత్ (518 మార్కులు), మండెపూడి అభిషేక్ బాబు (515 మార్కులు) లకు ఉయ్యూరు నాగిరెడ్డి చారిటబుల్ ట్రస్టు తరపున ఫణీంద్రరెడ్డి ఒక్కొక్కరికి రూ.5వేల చొప్పున నగదు ప్రోత్సాహకాలను అందజేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ తన తండ్రి నాగిరెడ్డి ఎన్నో సేవా కార్యక్రమాలు చేసేవారని ఆయన స్ఫూర్తితో తన తండ్రి పేరు మీద సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు చెప్పారు.

ప్రజాశక్తి - మంగళగిరి రూరల్

ఏపీ ఎస్ ఆర్ ఎం యూనివర్సిటీలో 78వ స్వాతంత్ర వేడుకలు ఘనంగా జరిగాయి. యూనివర్సిటీ వైస్ ఛాన్సలర్ ఆచార్య మనోజ్ కుమార్ అరోరా జాతీయ జెండానుఎగురవేసి ప్రసంగించారు. ఈ సందర్భంగా జరిగిన వేడుకలు సభలో ఐదేళ్ల సర్వీసు పూర్తి చేసుకున్న ఉద్యోగులకు ప్రశంసా పత్రాలు, జ్ఞాపికాలను ప్రధానమ్ చేశారు కార్యక్రమంలో రిజిస్ట్రార్ ఆర్ ప్రేమ్ కుమార్, పలువురు డైరెక్టర్లు పాల్గొన్నారు.

తాడికొండ సిఐ వాసుకు రాష్ట్రపతి ప్రత్యేక ప్రశంసా పత్రం

ప్రజాశక్తి-గుంటూరు జిల్లా ప్రతినిధి

విజయవాడలో జరిగిన 78వ స్వతంత్ర దినోత్సవ వేడుకల్లో భాగంగా తాడికొండ సిఐ కె.వాసుకు ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ‘ఇండియన్ పోలీస్ మెడల్’ ప్రశంసా పత్రం,రాష్ట్ర ప్రభుత్వం నుంచి ‘ముఖ్యమంత్రి సౌర్య పతకం’ ప్రదానం చేశారు. తాడికొండ సిఐ కె.వాసుకు భారత రాష్ట్రపతి ద్రౌపతి ముర్ము నుంచి ప్రశంసాపత్రం, పోలీసు మెడల్‌ను పంపగా వీటిని చంద్రబాబు నాయుడు అందచేశారు. ఈ సందర్భంగా వాసు పలువురి ప్రశంసలు అందుకున్నారు

ప్రజాశక్తి - మంగళగిరి రూరల్

మంగళగిరి రూరల్ ఎస్సై వెంకట్ కు ఉత్తమ అవార్డు లభించింది. గుంటూరులో జరిగిన 78వ స్వతంత్ర దినోత్సవ వేడుకల్లో మంగళగిరి ఎమ్మెల్యే, రాష్ట్ర మంత్రి నారా లోకేష్ చేతుల మీదుగా గురువారం ఉత్తమ సేవా పత్రం తీసుకున్నారు. విధి నిర్వహణలో ప్రతిభ కనబరచినందుకు ఈ సేవా పత్రం అందచేశారు. ఈ సందర్భంగా ఆయనను పలువురు ప్రశంసించారు.

ప్రజాశక్తి - మంగళగిరి

గుంటూరు పోలీస్ పరేడ్ గ్రౌండ్‌లో గురువారం జరిగిన 78వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలో రాష్ట్ర మంత్రి నారా లోకేష్ చేతుల మీదుగా మంగళగిరి సీకే హైస్కూల్ ఇంచార్జ్ హెడ్ మినిస్ట్రెస్ ఏవీఎస్ వరలక్ష్మికి ప్రశంసా పత్రాన్ని అందజేశారు. సి కె విద్యా సంస్థల అధ్యక్షులు చింతిక్రింది కనకయ్య, కరస్పాండెంట్ జంజనం పాండురంగారావు, సీకే జూనియర్ కళాశాల ప్రిన్సిపల్ ఏ రత్నబాబు, ఇతర పాలకవర్గ సభ్యులు, వరలక్ష్మికి అభినందనలు తెలియజేశారు.

ప్రజాశక్తి - దుగ్గిరాల

గత 16 సంవత్సరాల నుండి 108 వాహనంలో ఈఎంటి గా పనిచేస్తూ మండల ప్రజలతో పాటు అత్యవసర పరిస్థితులలో ఇతర మండలాలలోని ప్రజలు కూడా సేవలు అందిస్తూ అందరి మన్ననలు పొందుతున్న గొ రికపూడి ఆనందబాబుకు జిల్లా స్థాయిలో ఉత్తమ సేవ అవార్డు లభించినట్లు తెలిపారు. గుంటూరులోని పోలీస్ గ్రౌండ్ లో జరిగిన స్వాతంత్ర దినోత్సవ వేడుకల్లో మంత్రి నారా లోకేష్ చేతులమీదుగా అతనికి అవార్డు లభించినది.

కాల్వలో పడి వ్యక్తి గల్లంతు

ప్రజాశక్తి - దుగ్గిరాల

మండల కేంద్రం దుగ్గిరాలలోని నాగేంద్ర నగరం చెందిన నూతక్కి మల్లేశ్వరరావు (56) గురువారం రాత్రి కాలువలో పడి గల్లంతయినట్లు స్థానికులు తెలిపారు. బహిర్భుమికి వెళ్లి నిండుగా ప్రవహిస్తున్న కొమ్ముమూరు కాలువలో పడినట్లు స్థానికులు తెలిపారు. అతనికి భార్య ముగ్గురు కుమార్తెలు ఉన్నారు.

ఆత్మహత్యాయత్నం చేసిన యువకుడు మృతి

ప్రజాశక్తి - తెనాలి

ఆర్థిక ఇబ్బందులతో ఆత్మహత్యాయత్నం చేసిన యువకుడు చికిత్స పొందుతూ మృతి చెందిన ఘటనపై రూరల్ పోలీసులు కేసు నమోదు చేశారు. వారు వెల్లడించిన వివరాల ప్రకారం తేలప్రోలు గ్రామానికి చెందిన జాకీర్ హుస్సేన్ (25) ఏసి మెకానిక్ గా పని చేస్తున్నాడు. అదే వృత్తిలో ఉన్న మరో మిత్రునికి ఓ ప్రైవేటు ఫైనాన్స్‌లో అప్పు ఇప్పించాడు. అతను చెల్లించకపోవడంతో ఆ ఒత్తిడి జాకీర్ హుస్సేన్ పై పడింది. దీంతో తీవ్ర మనోవేదనకు గురైన జాకీర్ హుస్సేన్ ఈనెల 8న ఎలుకల మందు తాగి ఆత్మహత్యాయత్నం చేశాడు. కుటుంబ సభ్యులు గమనించి ఆసుపత్రికి తరలించగా చికిత్స పొందుతూ గురువారం మృతి చెందాడు. ఆసుపత్రి వర్గాల నుంచి వచ్చిన సమాచారం మేరకు పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

ఆటోను ఢీకొన్న లారీ - ముగ్గురికి గాయాలు

ప్రజాశక్తి - వినుకొండ

ముందు వెళ్తున్న ఆటోను వెనక నుండి ఐషర్ లారీ ఢీ కొట్టిన ఘటనలో ముగ్గురికి తీవ్రగాయలు అయ్యిన సంఘటన మండలంలోని విఠంరాజుపల్లి గ్రామ సమీపంలోని బాలాజీ ఎస్టేట్ వద్ద గురువారం చోటుచేసుకుంది. బాధితులు తెలిపిన వివరాల ప్రకారం వినుకొండ నుంచి శావల్యాపురం వెళ్తున్న ఆటోను వెనక నుంచి అతివేగంగా వచ్చిన ఐషర్ లారీ ఢీ కొనటంతో అందులో ప్రయాణిస్తున్న కనమర్లపూడి గ్రామానికి చెందిన ఆటో డ్రైవర్ మరియబాబు, రామాంజమ్మ, శ్రీలక్ష్మి గాయపడ్డారు క్షతగాత్రులను 108 ద్వారా వినుకొండ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించి చికిత్స అందిస్తున్నారు. పోలీసులు కేసు దర్యాప్తు చేస్తున్నారు.

కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో జెండా వందనం చేస్తున్న నాయకులు

పార్టీ కార్యాలయాల్లో పతాకావిష్కరణలు

ప్రజాశక్తి-గుంటూరు జిల్లా ప్రతినిధి

గుంటూరులోని టిడిపి జిల్లా కార్యాలయంలో 78వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. జిల్లా టిడిపి అధ్యక్షుడు తెనాలి శ్రావణ్ కుమార్, ప్రత్తిపాడు నియోజకవర్గ శాసనసభ్యుడు బూర్ల రామాంజనేయులు, నగర పార్టీ అధ్యక్షుడు డేగల ప్రభాకర్ తదితరులు హాజరై జాతీయ పతాకాన్ని ఎగురవేశారు. పార్టీ నాయకులు పిల్లి మాణిక్యరావు, మద్దిరాల ఇమ్మానుయేల్, గుంటుపల్లి శేషగిరిరావు, కంచర్ల శివరామయ్య, నాయుడు ఓంకార్, కల్లూరి శ్రీనివాసరావు, అన్నాబత్తుని జయలక్ష్మి, చుక్కపల్లి రమేష్, రావిపాటి సాయికష్ణ, వేములకొండ శ్రీనివాస్, తాళ్ళ వెంకటేష్ యాదవ్, పప్పుల దేవదాస్, కొనకళ్ల సత్యనారాయణ, మేళం సైదయ్య, ఘంటసాల సోమశేఖర్, షేక్ చిన్న బాజీ, దాసరి జ్యోతి, కూనంనేని వెంకటరమణ, వెంపాటి విజయలక్ష్మి, వడ్లమూడి వెంకటేశ్వరరావు, మన్నవ కోటేశ్వరరావు, మునగ గణపతి, తిరువళ్ళూరి పద్మ, తదితరులు పాల్గొన్నారు.

కాంగ్రెస్ కార్యాలయంలో : స్థానిక కాంగ్రెస్ కార్యాలయం రాజీవ్‌గాంధీ భవన్‌లో గురువారం జాతీయ పతాకాన్ని జిల్లా అధ్యక్షులు లింగంశెట్టి ఈశ్వరరావు, పిసిసి వర్కింగ్ ప్రెసిడెంట్ షేక్ మస్తాన్ వలి ఆవిష్కరించారు.కాంగ్రెస్ నాయకులు కూచిపూడి విజయ, వణుకూరి శ్రీనివాసరెడ్డి, అంబటిరత్తయ్య, గురు బ్రహ్మాచారి, బిళ్లా సునీల్, షేక్ ఇంతియాజ్, జాన్ బాబు పాల్గొన్నారు.

ఘనంగా శ్రీ శ్రీనివాస కన్వెన్షన్ ప్రారంభోత్సవం

ప్రజాశక్తి - తాడేపల్లి రూరల్

మంగళగిరి తాడేపల్లి మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని కుంచనపల్లి రోడ్డులోని అపర్ణ అమరావతి-1 ఎదురు శ్రీ ఫార్చ్యూన్ గ్రూప్ వారి శ్రీ శ్రీనివాస కన్వెన్షన్ (ఫంక్షన్ హాల్) ప్రారంభోత్సవ కార్యక్రమం గురువారం ఉదయం ఘనంగా నిర్వహించారు. అనంతరం జరిగిన విలేకరుల సమావేశంలో శ్రీ ఫార్చ్యూన్ గ్రూప్ ప్రతినిధి కొండా ప్రతాప్ రెడ్డి మాట్లాడుతూ మంగళగిరి-తాడేపల్లి మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో ఆధునిక హంగులతో 3 ఎకరాల విస్తీర్ణంలో, ఒకేసారి మూడువేల మంది అతి థులకు ఆతిథ్యం ఇచ్చే విధంగా ఈ కన్వెన్షన్‌ను నిర్మించామని అన్నారు. 150 కార్లు పార్కింగ్ చేసుకునే సౌకర్యంతో పాటు, అధునాతన విద్యుత్ కాంతులతో, పచ్చని గార్డెన్ తో రిస్టారును తలపిస్తుందన్నారు. అడ్వాన్స్ టెక్నాలజితో పాటు వాటర్ ఫౌంటైన్స్, చక్కటి ప్రశాంతమైన ఆహ్లాదకర వాతావరణంలో కన్వెన్షన్ హాల్ నిర్మించా మని ఆయన తెలిపారు. కార్యక్రమంలో ఫార్చ్యూన్ గ్రూప్ అధినేతలు కొండా ప్రతాపరెడ్డి, తమ్మా అనిల్ రెడ్డి, కొండా అశోక్ రెడ్డి, తమ్మా వీరారెడ్డి, వివిధ రాజకీయ పార్టీలకు చెందిన నాయకులు, స్థానికులు వేలాదిగా పాల్గొన్నారు.

మహారాజశ్రీ అడిషనల్ సీనియర్ సివిల్ జడ్జి వారి కోర్టు, తెనాలి
హెచ్.యం.ఓ.పి. నెం. 228/2023

బిట్వీన్ :
కన్నెగంటి సాంబశివరావు ..... పిటీషనర్
ఎదిరి
పెనుబాకుల అలియాస్ కన్నెగంటి రమ్య
.... రెస్పాండెంట్

పై నెంబరు పిటీషనరు మీపై మీకు, పిటీషనరుకు జరిగిన ది.22-08-2021న జరిగిన వివాహమును రద్దు పరచమని మొదలగు సంగతులతో పై పిటీషన్ ను పై కోర్టులో దాఖలు చేయగా, మీరు నోటీసులు తీసుకొనక ఎవేడ్ చేయుచున్నందున ఈ పేపరులో ప్రచురించమని అడిషన్ సీనియర్ సివిల్ జడ్జి తెనాలి కోర్టు వారు ఉత్తర్వులు దయచేసినారు. కావున మీరు ది. 19-08-2024వ తేదీ ఉదయం గం.10-30 నిమిషములకు పై కోర్టు వారి ఎదుట స్వయంగా గానీ, ప్లీడరు గారి ద్వారా గానీ హాజరై, మీ ఆక్షేపణలు తెలుపుకొనవలసినది. లేనిచో మీ పరోక్షమందు తీర్మానించబడునని యిందుమూలముగా తెలియజేయడమైనది.
వాయిదా : 19-08-2024

రెస్పాండెంట్ అడ్రస్ :
పెనుబాకుల అలియాస్ కన్నెగంటి రమ్య
భర్త కన్నెగంటి సాంబశివరావు
తండ్రి పెనుబాకుల వెంకట నారాయణ హోల్సేల్ మార్కెట్ ఎదురు,
బావాపేట, నర్సరావుపేట, పల్నాడు జిల్లా.

ఇట్లు,
పిటీషనరు తరుపు న్యాయవాది
కోగంటి శివశంకరరావు
న్యాయవాది
మారీసుపేట, తెనాలి
సెల్ నెం.9701997724.

IN THE COURT OF THE HON'BLE CHAIRMAN MACT CUM XXIV ADDI CHIEF JUDGE: CITY CIVIL COURT AT: HYDERABAD
MVOP. NO. 460 OF 2023

Between:
R.Sumalatha and Others.
...Petitioner
AND
Yeruvu Ganesh Reddy and Others.
...Respondents

To,
1. N.Srinu,S/o.Ramaiah,Occ:Driver of Crime Vehicle,R/o. Panasathota, Narasarao Pet,Guntur Dist.
...R3

Please take Notice that the above named Petitioner filed above O P against you and other for Compensation, Praying that the Hon'ble court for grant of compensation in favor of the petitioner. The Hon'ble Court posted the above case on 21-8-2024 .at 10.30 am for your appearance either in person or through an advocate, failing which the case will be heard and decided on merits in your absence.

(BY ORDER OF COURT)
M/s. Ravi Krishna Kumar,
Advocate,
Malakpet, HYDERABAD

జాతీయ రహదారి నిర్మాణంలో భూముల కోల్పోయే రైతులకు న్యాయం చేయాలి

ఎంపీకి బాధిత రైతులతో కలిసి సిపిఎం వినతి

ప్రజాశక్తి-ముప్పాళ్ల

167 ఏజి జాతీయ రహదారి నిర్మాణంలో భూసేకరణలో భూములు కోల్పోతున్న రైతులకు వాస్తవ ధరకు రెట్టింపు పరిహారం ఇవ్వాలని సిపిఎం రాష్ట్ర కమిటీ మాజీ సభ్యులు గద్దె చలమయ్య డిమాండ్ చేశారు. మండలంలోని ఇరుకుపాలెంలో పర్యటించిన ఎంపీ లావు శ్రీకృష్ణదేవరాయలుకు సత్తెనపల్లి, ముప్పాళ్ల మండల బాధిత రైతులతో కలిసి గురువారం వినతిపత్రం ఇచ్చారు. భూముల కోల్పోయే రైతులకు కలెక్టర్ అధ్యక్షతన సంయుక్త సమావేశం ఏర్పాటు చేసి నష్టపరిహారాన్ని అందజేయాలని కోరారు. ల్యాండ్ కన్వర్షన్ జరగనీ భూములకు పొలాల ధరలు నిర్ణయించడం సరైంది కాదని, అలాంటప్పుడు ల్యాండ్ కన్వర్షన్ కాకుండా భూములు రిజిస్ట్రేషన్ ఎలా చేసారని అడిగారు. ఎంపీ స్పందిస్తూ ఈ విషయాన్ని కలెక్టర్ దృష్టికి తీసుకెళ్లి రైతులను సంప్రదించి న్యాయం చేసేలా మాట్లాడతానన్నారు. కార్యక్రమంలో నాయకులు పి.మహేష్, ఎ.ప్రసాదరావు, బాధిత రైతులు పాల్గొన్నారు.

ప్రొటోకాల్ ఉల్లంఘన జరగలేదు : కలెక్టర్

ప్రజాశక్తి-పల్నాడు జిల్లా

నరసరావుపేట పట్టణం సత్తెనపల్లి రోడ్డులో గల డాక్టర్ కోడెల శివప్రసాదరావు క్రీడా ప్రాంగణంలో జరిగిన స్వాతంత్ర దినోత్సవాల్లో ప్రొటోకాల్ ఉల్లంఘన జరిగిందని, నరసరావుపేట ఎంపీ లావు శ్రీకృష్ణదేవరాయలు, ఎమ్మెల్యే డాక్టర్ చదలవాడ అరవిందబాబును అవమానించారని సోషల్ మీడియాలో జరుగుతున్న ప్రచారం సరికాదని జిల్లా కలెక్టర్ అరుణ్‌బాబు ఖండించారు. ప్రొటోకాల్ ఉల్లంఘన ఎక్కడ జరగలేదని, నిబంధనల మేరకు స్టేజి మీద అతిథులు కూర్చునేలా చర్యలు తీసుకున్నామని చెప్పారు.

ప్రారంభానికి సిద్ధమైన అన్న క్యాంటీన్

ప్రజాశక్తి - సత్తెనపల్లి రూరల్

సత్తెనపల్లి పట్టణంలోని తాలూకా సెంటర్లో ఏర్పాటు చేసిన అన్న క్యాంటీన్ ప్రారంభానికి సిద్ధమైంది. ఎమ్మెల్యే కన్నా లక్ష్మీనారాయణ శుక్రవారం ఉదయం8 గంటలకు ప్రారంభిస్తారని ఎమ్మెల్యే కార్యాలయం గురువారం ఒక ప్రకటనలో తెలిపింది. రూ.ఐదుకే ఆహార పదార్థాలు అందచేయాలనే ఉద్దేశంతో 2014లో అప్పటి టిడిపి ప్రభుత్వం అన్న క్యాంటీన్‌ను ఏర్పాటు చేసింది. 2019లో వైసిపి ప్రభుత్వం అధికారంలోకి రాగానే అన్న క్యాంటీన్లను మూసివేసింది. ప్రస్తుతం కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన నేపథ్యంలో అన్న క్యాంటీన్ తిరిగి పున్న ప్రారంభిస్తున్నారు.



ఘనంగా స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు

మండల పరిషత్ కార్యాలయం వద్ద

కె-రిడ్జ్ ఇంటర్ నేషనల్ స్కూల్లో

వాగ్దేవి డిగ్రీ కళాశాలలో

ప్రజాశక్తి-పల్నాడు జిల్లా

78 స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా జాతీయ పతాకం రెపరెపలాడింది. జిల్లా వ్యాప్తంగా ప్రభుత్వ, ప్రైవేటు కార్యాలయాలు, విద్యాసంస్థలు, వివిధ రాజకీయ పార్టీలు, సంఘాల కార్యాలయాల్లో మువ్వన్నెల జెండాలను ఎగురవేశారు. స్వాతంత్ర్య సమరయోధుల చిత్రపటాలకు పూలమాలలేసి నివాళులర్పించారు. ఇందులో భాగంగా పల్నాడు జిల్లా కేంద్రమైన నరసరావుపేటలోని టిడిపి కార్యాలయంలో జాతీయ జెండా ఎగుర వేస్తున్న ఎమ్మెల్యే డాక్టర్ చదలవాడ అరవిందబాబు ఎగురవేశారు. మండల పరిషత్ కార్యాలయం వద్ద మహనీయుల విగ్రహాలకు పూల మాల వేసి నివాళులరించారు. మహాత్మాగాంధీ విగ్రహానికి మాజీ ఎమ్మెల్యే డాక్టర్ గోపిరెడ్డి శ్రీనివాసరెడ్డి పూలమాలలేసి నివాళులర్పించారు. పట్టణంలోని కె-రిడ్జ్ ఇంటర్ నేషనల్ స్కూల్, ఢిల్లీ పబ్లిక్ స్కూల్, ఐగ్రో ఇంటర్ నేషనల్ స్కూల్, నారాయణ, శ్రీ చైతన్య, కష్ణ చైతన్య, గీతాంజలి,సిబిఐటి, ఓక్ ల్యాండ్ తదితర పాఠశాలల్లో, తిరుమల, సాయి తిరుమల, నరసరావుపేట, జె.ఎన్.టి.యు, ఎస్.ఎస్.ఎన్, కెబిఆర్, కె.ఆర్ తదితర కళాశాలల్లో జాతీయ జెండాలను ఎగురవేసి వేడుకలు చేశారు. వాగ్దేవి డిగ్రీ కళాశాలలో జాతీయ జెండాను కళాశాలల సెక్రటరీ-కరస్పాండెంట్ రాయల శ్రీనివాసరావు ఎగురవేశారు. జిల్లా పోలీస్ కార్యాలయంలో జెండాను ఎస్పీ కె.శ్రీనివాసరావు ఎగురవేశారు. మహాత్మా గాంధీ చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు.

ప్రజాశక్తి-పిడుగురాళ్ల

ఎంతో మంది స్వాతంత్ర్య సమరయోధుల త్యాగమే నేడు మనం అనభవిస్తున్న స్వాతంత్ర్యమని గురజాల ఎమ్మెల్యే యరపతినేని శ్రీనివాసరావు అన్నారు. పిడుగురాళ్ల పట్టణంలో తహశీల్దార్, మన్నెం పుల్లారెడ్డి జెడ్‌పి పాఠశాలలో జెండాలను ఎగురవేసిన ఆయన ఎన్‌సిసి కేడెట్ల గౌరవ వందనం స్వీకరించారు. జిల్లాలోనే పెద్దదైన పాఠశాల అభివృద్ధికి అన్ని విధాలుగా కృషి చేస్తానన్నారు. హెచ్‌ఎం ఎల్.ధనలక్ష్మి, జెడ్‌పిటిసి జంగా వెంకట కోటయ్య, పట్టణ సిఐ వెంకట్రావ్, డాక్టర్ వున్నం నాగమల్లికార్జునరావు, టిడిపి నాయకులు పాల్గొన్నారు.

జీవన ప్రమాణాలు పెంచే, ఐక్యతను కాపాడే వ్యవస్థ కావాలి

సిపిఎం ఆధ్వర్యంలో స్వాతంత్ర్య దినోత్సవంలో నాయకులు

ప్రజాశక్తి-సత్తెనపల్లి

దేశ యువశక్తిని ఉపయోగించి ప్రజల జీవన ప్రమాణాలను పెంచుతూ జాతీయ సమైక్యతను కాపాడే రాజకీయ వ్యవస్థ కావాలని సిపిఎం రాష్ట్ర కమిటీ మాజీ సభ్యులు గద్దె చలమయ్య అన్నారు. స్వాతంత్ర్య దినోత్సవాన్ని పురస్కరించుకొని గురువారం స్థానిక పుతుంబాక భవన్ వద్ద జాతీయ జెండాను సిపిఎం ఆధ్వర్యంలో చలమయ్య ఆవిష్కరించి మాట్లాడారు. స్వాతంత్ర్య ఉద్యమంలో మహాత్మా గాంధీతో పాటు ఆనాడు కమ్యూనిస్టులు, గదర్ వీరులు, జాతీయ విప్లవకారులు పోరాడారని చెప్పారు. ప్రపంచంలోనే అత్యధికంగా యువశక్తి మనదేశంలో ఉందని, మంచి వాతావరణం, నీరు మనవవనరులు అత్యధికంగా ఉన్నాయని, వాటన్నిటిని ఉపయోగించుకొని ప్రజల జీవన ప్రమాణాలను పెంపొందించి దేశాన్ని ముందుకు తీసుకు వెళ్లాల్సిన బాధ్యత పాలకవర్గాలపైన ఉందని చెప్పారు. అయితే నేటి పాలకులు దానికి బదులుగా యువశక్తిని నిర్వీర్యం చేసి, కులాల మధ్య, మతాల, మధ్య చిచ్చులు పెడుతున్నారని విమర్శించారు. పొరుగు దేశాలతో వైరాలు పెంచుకొని యుద్ధ వాతావరణం సృష్టించి, దేశభక్తిని, భావోద్వేగాలను రెచ్చగొట్టి అధికారాన్ని నిలబెట్టుకోవాలి చూస్తున్నారని చెప్పారు. ఈ కుట్రలను ఛేదించి దేశాన్ని అభివృద్ధి బాటలో నడుపుకోవాల్సిన బాధ్యత అందరిపైనా ఉందన్నారు. కార్యక్రమంలో సిపిఎం నాయకులు ఎ.వీరబ్రహ్మం, ఎ.ప్రసాదరావు, జె.రాజకుమార్, జి.సుసులోవ్, కె.శివదుర్గారావు, జి.ఏసురత్నం, పి.ప్రభాకర్, ఎం.హరిపోతురాజు, కె.జగన్ పాల్గొన్నారు.

ప్రజాశక్తి-పల్నాడు జిల్లా

పల్నాడు జిల్లా కేంద్రమైన నరసరావుపేట పట్టణం కోటప్పకొండ రోడ్డులోని సిపిఎం కార్యాలయం వద్ద జాతీయ జెండాను సీనియర్ నాయకులు కె.రామారావు ఆవిష్కరించారు. స్వాతంత్ర్య సమరయోధుల స్ఫూర్తితో ప్రతి ఒక్కరూ దేశాభివృద్ధికి పాటుపడాలని, ప్రతి ఒక్కరూ దేశ సేవకు పునరంకితం కావాలని అన్నారు. కార్యక్రమంలో సిపిఎం జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు ఎ.లక్ష్మీశ్వరరెడ్డి, పట్టణ కార్యదర్శి సిలార్ మసూద్, నాయకులు డి.శివకుమారి, శుభాష్‌చంద్రబోస్, రబ్బానీ, ఆంజనేయులు పాల్గొన్నారు.

ప్రజాశక్తి - పిడుగురాళ్ల

పట్టణంలో బ్రహ్మానందరెడ్డి కాలనీలో మున్సిపల్ వర్కర్స్ నివాస ప్రాంతంలో సిఐటియు ఆధ్వర్యంలో స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా జన జాగరణ కార్యక్రమం నిర్వహించారు. కార్మికులు, ప్రజాసంఘాల నాయకులు దేశభక్తి గీతాలు, విప్లవ గీతాలు ఆలపించారు. సిఐటియు మండల కార్యదర్శి టి.శ్రీనివాసరావు మాట్లాడుతూ స్వాతంత్ర్యోద్యమ నేపథ్యాన్ని, అందులో పాల్గొన్న వివిధ స్రవంతులను వివరించారు. అనంతరం సిపిఐ పట్టణ కార్యదర్శి జె.కృష్ణనాయక్ మాట్లాడారు. ఎస్.సీతారామయ్య, కొండలు, వీరమ్మ, లక్ష్మి, సుజాత, శవరమ్మ, శ్రీకాంత్, సుజాత, కళాకారులు టి.శ్రీనివాసరావు, పి.చంద్రం, పురుషోత్తం పాల్గొన్నారు.

ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో ఆటల పోటీలు

స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో పిడుగురాళ్ల మండలం తుమ్మలచెరువు హైస్కూల్ విద్యార్థులకు ఆటల పోటీలు నిర్వహించారు. వాలీబాల్, కబడ్డీ ఖోఖో పోటీలు నిర్వహించి విజేతలకు బహుమతులు అందించారు. ఎస్ఎఫ్ఐ మండల అధ్యక్షులు కె.రోహిత్ మాట్లాడుతూ విద్యార్థులు చదువుతోపాటు ఆటల్లో కూడా తమ ప్రతిభను చూపించాలని అన్నారు. డ్రగ్స్ రహిత దేశంగా సంపూర్ణ మహిళా రక్షణ రాష్ట్రంగా నిర్మించుకోవడం కోసం అందరూ పాటుపడాలన్నారు. కార్యక్రమంలో పాఠశాల హెచ్‌ఎం, ఉపాధ్యాయులు ఎస్ఎఫ్ఐ మండల నాయకులు ఎం.అజయ్, షేక్ యాసిన్, డి.వేణు, జి.నరేంద్ర, రామకృష్ణ పాల్గొన్నారు.

ప్రజాశక్తి - అమరావతి

స్థానిక సిపిఎం కార్యాలయం వద్ద జాతీయ జెండాను ఆ పార్టీ మండల కార్యదర్శి బి.సూరిబాబు అవిష్కరించారు. ఈ సందర్భంగా మొక్కలు నాటారు. లక్ష్మణ్, మొహిద్దీన్‌వలి, రఫీ, నాగుల్‌మీరా, టి.సుబ్బారావు, ఎం.నవీన్, పి.సత్యనారాయణ, కె.మధు, ఎస్.రాజు పాల్గొన్నారు.

ఆకట్టుకున్న శకటాల ప్రదర్శన

సమరయోధుల కుటుంబ సభ్యులకు లోకేష్ పరామర్శ

ప్రజాశక్తి-గుంటూరు జిల్లా ప్రతినిధి

స్వాతంత్ర్య దినోత్సవ వేడకల్లో భాగంగా గురువారం స్థానిక పోలీసు పేరేడ్ గ్రౌండ్స్‌లో వివిధ శాఖలు నిర్వహించిన శకటాల ప్రదర్శన ఆహుతులను ఆకట్టుకున్నాయి. జిల్లాలో అమలు చేస్తున్న ప్రభుత్వ సంక్షేమ, అభివృద్ధి పథకాలను వివరిస్తూ ప్రభుత్వ శాఖలు శకటాలను ప్రదర్శించారు. జిల్లా విద్యాశాఖ, సమగ్ర శిక్ష, వ్యవసాయ శాఖ, ఉద్యానశాఖ, జిల్లా వైద్యారోగ్యశాఖ, ఆంద్రప్రదేశ్ గృహ నిర్మాణ సంస్థ, మంగళగిరి, తాడేపల్లి నగరపాలక సంస్థ, జిల్లా రవాణా శాఖ, మహిళాభివృద్ధి, శిశు సంక్షేమ శాఖ, జిల్లా గ్రామీణాభివృద్ధి, వెలుగు, మెప్మా సంస్థ లు , పంచాయితీరాజ్, గ్రామీణాభివద్ది సంస్థ, జిల్లా ప్రజా పరిషత్, గుంటూరు నగరపాలక సంస్థ తదితర శాఖల శకటాలు ప్రదర్శించడం జరిగింది. శకటాల ప్రదర్శనలో మొదటి స్థానం రవాణాశాఖ, ద్వితీయ స్థానం ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర విపత్తు స్పందన , అగ్నిమాపక సేవలు శాఖ, తృతీయ స్థానం జిల్లా విద్యాశాఖ, సమగ్ర శిక్ష శాఖ సాధించాయి. స్వాతంత్ర్య సమరయోధుల కుటుంబ సభ్యులను పరామర్శించి వారితో ఫోటోలు దిగారు. జిల్లా విద్యాశాఖ ఆధ్వర్యంలో విద్యార్థులు ప్రదర్శించిన సాంస్కృతిక ప్రదర్శనలు స్వాతంత్ర్య సమరం నాటి ఘటనలను, స్వాతంత్ర్య సమర యోధుల త్యాగాలను స్మరణకు తీసుకువచ్చి స్వాతంత్ర్య దినోత్సవ స్ఫూర్తిని నింపాయి. సెయింట్ జోసఫ్ గరల్స్ హైస్కూల్, శ్రీ వెంకటేశ్వర బాలకుటీర్, యాదవ హైస్కూల్, హిందూ కళాశాల హైస్కూల్, పీఎంసీ హైస్కూల్ విద్యార్థులు దేశభక్తి ప్రభోద గీతాలకు అనుగుణంగా చేసిన నత్య ప్రదర్శన వీక్షకులను ఆకట్టుకున్నాయి. మంత్రి నారా లోకేష్ చిన్నారుల ప్రదర్శలను ఆసక్తిగా తిలకించారు. విద్యార్థులను అభినందించారు. స్వాతంత్య్ర సమర యోధులను, యుద్ధవీరులను మంత్రి నారా లోకేష్ ఘనంగా సన్మానించారు. విధి నిర్వహణలో ఉత్తమ సేవలు అందించిన పోలీసు అధికారులకు మెడల్స్, జిల్లా అధికారులకు, ఉద్యోగులకు ప్రశంస పత్రాలను మంత్రి నారా లోకేష్ ప్రదానం చేశారు. డీఆర్డీఏ, మెప్మా ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన స్టాల్ లో మహిళా స్వయం సహాయక సంఘాలు ఉత్పత్తులను, చేనేత వస్త్రాలను మంత్రి కొనుగోలు చేశారు. విభిన్న ప్రతిభావంతులకు ల్యాప్ ట్యాప్ లు , సెల్ ఫోన్ లు, వీల్ చైర్స్ అందించారు. జిల్లా కలెక్టర్ ఎస్ నాగలక్ష్మి, ఐజీ సర్వశ్రేష్టి త్రిపాఠి, జిల్లా ఎస్పీ సతీష్ కుమార్, శాసనమండలి సభ్యులు పంచుమర్తి అనురాధ, కెఎస్ లక్ష్మణ రావు, చంద్రగిరి ఏసు రత్నం, శాసన సభ్యులు గల్లా మాధవి, నసీర్ అహ్మద్, బూర్ల రామాంజనేయులు, తెనాలి శ్రావణ్ కుమార్, నగరపాలక సంస్థ కమిషనర్ పులి శ్రీనివాసులు తదితరులు పాల్గొన్నారు.



స్వాతంత్రోద్యమంలో త్యాగధనుల స్ఫూర్తిని స్మరించుకోవాలి

ప్రజాశక్తి తెనాలి

స్వాతంత్రో ద్యమంలో త్యాగధనుల స్ఫూర్తిని స్మరించుకోవాలని సబ్ కలెక్టర్ ప్రఖర్ జైన్ అన్నారు. పట్టణంలోని ప్రభుత్వ కార్యాలయాలు, విద్యాసంస్థలు, పలు పార్టీ కార్యాలయాలు, వ్యాపార కూడళ్ళలో 78వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు గురువారం ఘనంగా నిర్వహించారు. మువ్వన్నెల జెండా వాడవాడలా రెపరెపలాడింది. తొలుత సబ్ కలెక్టర్ కార్యాలయం లో సబ్ కలెక్టర్ ప్రఖర్ జైన్ జాతీయ జెండా ఆవిష్కరించారు. తహసిల్దార్ కార్యాలయంలో తాసిల్దార్ కె వి గోపాలకృష్ణ జాతీయ జెండాను ఆవిష్కరించారు. స్థానిక కొత్తపేటలోని టిడిపి కార్యాలయంలో మాజీ మంత్రి ఆలపాటి రాజేంద్రప్రసాద్ జాతీయ జెండా ఆవిష్కరించారు. స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలలో భాగంగా స్వాతంత్ర సమర యోధులను, వారి కుటుంబ సభ్యులను తహసీల్దార్ కెవి గోపాలకృష్ణ గురువారం సత్కరించారు. సత్కారం పొందిన వారిలో 106 సంవత్సరాల శతాధిక వృద్ధురాలు ఉన్నారు.

జాతీయ జెండా ఆవిష్కరిస్తున్న సబ్ కలెక్టర్

రెపరెపలాడిన తిరంగ జెండా

ప్రజాశక్తి-గుంటూరు

గుంటూరు నగరంలోని వివిధ ప్రభుత్వ కార్యాలయాలు, వివిధ సంస్థల ఆధ్వర్యంలో 78వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు ఘనంగా జరిగాయి.

జీఎంసి ప్రధాన కార్యాలయంలో..

స్థానిక జీఎంసి ప్రధాన కార్యాలయంలో స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. నగర కమిషనర్ పులి శ్రీనివాసులు, ఎమ్మెల్సీ కెఎస్.లక్ష్మణరావు, అధికారులు, ప్రజాప్రతినిధులతో కలిసి జీఎంసి ప్రధాన కార్యాలయం, జిన్నా టవర్ సెంటర్, ఎన్‌టిఆర్ స్టేడియంలో జెండా ఆవిష్కరణ చేశారు. ఎన్‌సిసి విద్యార్థుల నుండి గౌరవ వందనం స్వీకరించారు. అనంతరం విధుల్లో ప్రతిభ చూపిన ఉద్యోగులకు, కార్మికులకు ప్రశంసా పత్రాలు అందించారు. హిమని సెంటర్‌లోని మహాత్మా గాంధీ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళి అర్పించారు. అలాగే జీఎంసి ఆధ్వర్యంలో లాడ్జి సెంటర్ నుండి ఎన్టీఆర్ స్టేడియం వరకు 200 మీటర్ల జాతీయ జెండాతో నిర్వహించిన హర్ ఘర్ తిరంగా ర్యాలీలో కమిషనర్ పులి శ్రీనివాసులు, ప్రజా ప్రతినిధులు, అధికారులు పాల్గొన్నారు. కార్యక్రమంలో డిప్యూటీ మేయర్ షేక్ సజీల, అదనపు కమిషనర్ కె.రాజ్యలక్ష్మి, డిప్యూటీ కమిషనర్లు సిహెచ్.శ్రీనివాస్, టి.వెంకట కష్ణయ్య, డి.వెంకట లక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

ఎల్ఐసి కార్యాలయంలో..: ఎల్ఐసి ఉద్యోగుల ఆధ్వర్యంలో స్థానిక అరండల్‌పేటలోని ఎల్ఐసి కార్యాలయం వద్ద జాతీయ పతాకాన్ని బ్రాంచ్ మేనేజర్ ఆర్.వి.సుబ్బారావు ఎగురవేశారు. అనంతరం ఉద్యోగులను ఉద్దేశించి ఆయన ప్రసంగించారు. కార్యక్రమంలో జె.రాజేంద్రప్రసాద్, వివికె.సురేష్, ఆర్‌విఎస్ శ్రీనివాసరావు, జి.దీప్తి కిరణ్మయి, అడపా శంకర్, పి.బాలాత్రిపుర సుందరి, ఎన్.విజయలక్ష్మి పాల్గొన్నారు. అనంతరం ఎక్కువ పాలసీలు, ప్రీమియం సేకరించిన ఏజెంట్లను సన్మానించారు.

పొగాకు బోర్డులో.. : స్థానిక జిటి రోడ్డులోని పొగాకు బోర్డు ప్రధాన కార్యాలయంలో స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలలో భాగంగా పొగాకు బోర్డు అధ్యక్షులు సిహెచ్.యశ్వంత్‌కుమార్ జాతీయ జెండా ఎగురవేశారు. ఈ కార్యక్రమంలో బోర్డు ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ డాక్టర్ అద్దంకి శ్రీధర్‌బాబు అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు. ఇంటర్, టెన్త్ ఫలితాల్లో ఎక్కువ మార్కులు పొందిన విద్యార్థులకు బహుమతులు, బోర్డు సిబ్బంది, సభ్యులకు బహుమతులు అందించారు.

బాపూజి విద్యా సంస్థల్లో.. : స్థానిక సంగడిగుంటలోని బాపూజీ విద్యా సంస్థల్లో నిర్వహించిన స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల్లో కమిటీ అధ్యక్షులు సాదు శివశంకరరావు, కార్యదర్శి కర్పూరపు రామకృష్ణప్రభు జాతీయ జెండా ఎగురవేశారు. కార్యక్రమంలో చలమయ్య డిగ్రీ కాలేజి ప్రిన్సిపాల్ యం.శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

చిల్డ్రన్స్ క్లబ్ ఆధ్వర్యంలో..: చిల్డ్రన్స్ క్లబ్ ఆద్వర్యంలో స్థానిక గుజ్జనగుండ్ల, పాతగుంటూరు, స్వర్ణాంధ్ర నగర్ ప్రాంతాల్లో నిర్వహిస్తున్న ఉచిత ట్యూషన్ సెంటర్లలో 78వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు నిర్వహించారు. విద్యార్థులు స్వాతంత్ర్య ఉద్యమ నాయకుల ఫోటోలు, జాతీయ జెండాలు, బ్యాడ్జీలు, బెలూన్లతో దేశభక్తి నినాదాలు చేస్తూ గుజ్జనగుండ్ల సెంటర్‌లో ర్యాలీ నిర్వహించారు. కార్యక్రమంలో సిఐటియు జిల్లా అధ్యక్షులు దండా లక్ష్మీనారాయణ, చిల్డ్రన్స్ క్లబ్ నిర్వాహకులు కె.శ్రీనివాసరావు, షేక్.ఖాసిం, షహీద్, షేక్.మస్తాన్‌వలి, జి.లూదర్‌పాల్, ఆర్.నిర్మలాదేవి, ఎ.కళ్యాణి, బి.సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

ఉర్దూ డిఐ కార్యాలయంలో..: స్థానిక చౌత్రా సెంటర్‌లోని ఉర్దూ పాఠశాలల ఉపతనిఖీ అధికారి కార్యాలయంలో జాతీయ జెండాను ఉర్దూ డిఐ ఎండి.ఖాసిం ఎగురవేశారు. ఈ కార్యక్రమంలో ప్రభుత్వ ప్రాథమిక పాఠశాల హెచ్ఎం రాబియా బస్రి, ఉపాధ్యాయులు సాజిదా, హబిబున్నీసా తదితరులు పాల్గొన్నారు. అలాగే ఉర్దూ బాలికోన్నత పాఠశాలలో యాజమాన్య కమిటీ ఛైర్మన్ దుర్గాభాయి జాతీయ జెండా ఎగురవేశారు. కార్యక్రమంలో వైస్ ఛైర్మన్ మల్లేశ్వరరావు, సభ్యులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

శారదా నికేతన్‌లో..: స్థానిక బ్రాడీపేటలోని శారదా నికేతన్‌లో స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలకు ముఖ్య అతిథిగా మానవత స్వచ్ఛంద సేవా సంస్థ అధ్యక్షులు, రోటరీ క్లబ్ ఆఫ్ గుంటూరు సెంటినియల్ మాజీ ప్రెసిడెంట్ కొమ్మాలపాటి శ్రీనివాసరావు, లయన్స్ క్లబ్ ప్రెసిడెంట్ లయన్ డాక్టర్ జె.రాజేష్ రోషన్, లయన్స్ క్లబ్ సెక్రెటరీ అఖిల్, మెంబర్ ఉగ్గిరాల సీతారామయ్య తదితరులు పాల్గొన్నారు. ఉన్నవ కుటుంబ సభ్యులు వి.హేమ పాల్గొని ప్రసంగించారు. మెరిట్ విద్యార్థులకు ఉపకార వేతనాలు సంస్థ కార్యనిర్వహణాధికారి జి.శ్రీనివాసరావు అందించారు. ప్రిన్సిపాల్ డాక్టర్ పి.కోటిరత్నం, హైస్కూల్ హెచ్ఎం ఎన్.ఉషాకుమారి తదితరులు పాల్గొన్నారు.

తాడేపల్లిలో స్వాతంత్ర్య దినోత్సవాలు

ప్రజాశక్తి-తాడేపల్లి : 78వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు గురువారం తాడేపల్లిలో ఘనంగా జరిగాయి. ముగ్గురోడ్డులో జరిగిన కార్యక్రమంలో సిఆర్‌పిఎఫ్ ఎస్ఐగా విధులు నిర్వర్తిస్తున్న దర్శనపు నవీన్ జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో ముగ్గురోడ్డు యువత పాల్గొన్నారు. తాడేపల్లి పోలీస్‌స్టేషన్, తహశీల్దార్ కార్యాలయం, మున్సిపల్ జోనల్ కార్యాలయంతో పాటు వివిధ ప్రభుత్వ కార్యాలయాలు, ఆసుపత్రులు, పాఠశాలల్లో జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. నియోజకవర్గ నాయకులు ఎస్కె సలీమ్ జాతీయ జెండాను ఆవిష్కరించారు. సుందరయ్యనగర్‌లో లీలా సుందరయ్య వేదిక వద్ద జాతీయ జెండాను కంప్యూటర్ శిక్షన ఉపాధ్యాయులు శ్రీవాణి ఆవిష్కరించారు. దేశభక్తి గీతాలు ఆలపించారు. ప్రజాశక్తి బుక్‌హౌస్ ఎడిటర్ ఎస్.వెంకట్రావు మాట్లాడారు. కార్యక్రమంలో కె.కరుణాకరరావు, ఎస్.గిరిజ, ఉష, సుధ, రామకృష్ణ, తదితరులు పాల్గొన్నారు. పెనుమాకలో జరిగిన కార్యక్రమంలో టిడిపి మండల కార్యదర్శి కొల్లి శేషు, గ్రామ అధ్యక్షులు పి.వీరేంద్రనాథ్, గుంటూరు పార్లమెంట్ తెలుగు రైతు అధ్యక్షులు కె.రాజశేఖరరెడ్డి, శివగోవిందరెడ్డి, ఎస్కె జానీ పాల్గొన్నారు.

మాట్లాడుతున్న వై నేతాజి

ప్రజల భాగస్వామ్యంతోనే నవభారత నిర్మాణం సాధ్యం

ప్రజాశక్తి-గుంటూరు

భారతదేశంలో కుల, మత, వర్గ ప్రాంతాలకు అతీతంగా ప్రజా సమూహాలన్నిటిని భాగస్వామ్యులును చేసి నిర్మాణాత్మక కషి చేస్తేనే సమ్మిళత భారత్ వికసిస్తుందని సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి వై.నేతాజీ అన్నారు. స్వాతంత్ర దినోత్సవం సందర్భంగా స్థానిక సంజీవయ్య నగర్ భవన నిర్మాణ కార్మిక సంఘం ఆఫీసులో సిఐటియు ఆధ్వర్యంలో నిర్వహించిన సాంస్కృతి కార్యక్రమాలకు సిఐటియు నగర ప్రధాన కార్యదర్శి కె.శ్రీనివాసరావు అధ్యక్షతన వహించారు. నేతాజి మాట్లాడుతూ స్వాతంత్ర్యం కోసం మహాత్మా గాంధీ, నెహ్రూ, అంబేద్కర్ వంటి అనేక మంది మహానుభావులు కృషి చేశారన్నారు. వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి ఇ.అప్పారావు మాట్లాడుతూ స్వాతంత్ర్యం వచ్చి ఇన్నేళ్లయినా ప్రపంచ ఆకలి సూచికలో దేశం 94వ స్థానంలో, ఆరోగ్య వ్యయంలో 141వ స్థానంలో, పత్రికా స్వేచ్ఛ లో 159 వ స్థానంలో, తలసరి ఆదాయంలో 125వ స్థానంలో ఉన్నామన్నారు. ప్రజానాట్యమండలి జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు దేవరకొండ శ్రీనివాసరావు, పద్మ, ఆటో వర్కర్స్ యూనియన్ నగర ప్రధాన కార్యదర్శి గండికోట శంకర్రావు విప్లవ, అభ్యుదయ, దేశభక్తి గీతాలు ఆలపించారు. కార్యక్రమంలో పౌర సంక్షేమ సంఘం నగర నాయకులు కె.నళిని కాంత్, సిఐటియు తూర్పు కమిటీ అధ్యక్షులు టి.రాధ, భవన నిర్మాణ కార్మిక సంఘం తూర్పు కమిటీ ప్రధాన కార్యదర్శి పి దీవెనరావు తదితరులు పాల్గొన్నారు.

ఎయిమ్స్ సెంటర్ ఆటో వర్కర్స్ యూనియన్ ఆధ్వర్యంలో

స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు

ప్రజాశక్తి - మంగళగిరి

ఎయిమ్స్ ఆటో వర్కర్స్ యూనియన్ సిఐటియు ఆధ్వర్యంలో గురువారం స్వాతంత్ర దినోత్సవ వేడుకలు జరిగాయి. ఈ సందర్భంగా జాతీయ జెండాను సిఐటియు సీనియర్ నాయకులు జెవి రాఘవులు ఆవిష్కరించారు. కార్యక్రమంలో యూనియన్ గౌరవాధ్యక్షులు వివి జవహర్లాల్, సిఐటియు పట్టణ కార్యదర్శి ఎం బాలాజీ, ఆటో వర్కర్స్ యూనియన్ నాయకులు షేక్ కాజా, ఎం వి సుబ్బారావు, దేవ సహాయం, కోటేశ్వరరావు, జిలాని తదితరులు పాల్గొన్నారు.

రూరల్ ఎస్ఐగా ఎం.నారాయణ

ప్రజాశక్తి - మాచర్ల రూరల్

మాచర్లరూరల్ ఎస్‌గా ఎం.నారాయణ ఉద్యోగ బాధ్యతలు చేపట్టారు. విఆర్‌లో ఉన్న ఈయన మాచర్ల రూరల్ ఎస్.ఐగా బదిలీపై వచ్చారు. ఇప్పటి వరకు ఇక్కడ పని చేసిన రాజశేఖర్ విఆర్‌కు బదిలీ అయ్యారు. ఈ సందర్భంగా ఎస్ఐ నారాయణ మాట్లాడుతూ గ్రామాలలో శాంతిభద్రతలను కాపాడతామన్నారు. ప్రజలు సహకారం అందించాలన్నారు. అసాంఘిక కార్యక్రమాలకు దూరంగా ఉండాలన్నారు.

వయనాడ్ బాధితులకు రైతుసంఘం సాయం

ప్రజాశక్తి - పల్నాడు జిల్లా

కేరళరాష్ట్రం వయనాడ్ జిల్లాలో తుఫాను బీభత్సానికి సర్వం కోల్పోయి నిరాశ్రయులైన బాధితులను ఆదుకోవాల్సిన బాధ్యత ప్రతిఒక్కరిపై ఉందని ఏపి రైతుసంఘం పల్నాడు జిల్లా ప్రధాన కార్యదర్శి ఏపూరి గోపాలరావు పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా గోపాలరావు మాట్లాడుతూ గత నెలలో కేరళ రాష్ట్రం వయనాడ్‌లో భారీ వర్షాలకు కొండచరియలు విరిగిపడి గ్రామాలకు గ్రామాలు కొట్టుకుపోవడం బాధకమన్నారు. వందల మంది మృతి చెందడం, ఎంతోమంది ఆస్పత్రుల పాలవ్వడం దురదృష్టకరనమన్నారు. ఆ బాధితుల సహాయార్థం పల్నాడు జిల్లా రైతు సంఘం, పల్నాడు జిల్లా కమిటీ సేకరించిన రూ 11.105 నగదును రైతుసంఘం రాష్ట్ర ఖాతాకు జమ చేశామన్నారు. రైతుసంఘం పిలుపు మేరకు విరాళాలు అందజేసిన దాతలకు రైతు సంఘం జిల్లా కమిటీ తరపున కృతజ్ఞతలు తెలుపుతున్నట్లు పేర్కొన్నారు.

నాగిరెడ్డిపై అక్రమ కేసును ఎత్తేయాలి

ప్రజాశక్తి - వినుకొండ

నూజెండ్ల మండలం ఉప్పలపాడు గ్రామానికి చెందిన వైసీపీ నాయకుడు నక్క నాగిరెడ్డిపై పెట్టిన అక్రమ కేసును ఎత్తివేయాలని మాజీ ఎమ్మెల్యే బొల్లా బ్రహ్మనాయుడు డిమాండ్ చేశారు. స్థానిక వైసిపి కార్యాలయంలో గురువారం ఆయన విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మేకల కోటమ్మ గుడిసెకు తానే నిప్పు పెట్టానని అదే కాలనీకి చెందిన ధర్నాసి చిన్న కోటయ్య స్వయంగా చెప్తున్నప్పటికీ పోలీసులు పెడచెవిన పెట్టడం సరికాదన్నారు. పోలీసులు ఎటువంటి విచారణ లేకుండా నాగిరెడ్డిపై 307, ఎస్సీ ఎస్టీ కేసులు నమోదు చేయటం ఏమిటని ప్రశ్నించారు. వినుకొండ మండలంలోని నడిగడ్డ చేపల చెరువు సొసైటీ అధ్యక్షుడు పేరు తప్పుడు కేసులు పెట్టడం దుర్మార్గమన్నారు. నాగిరెడ్డిపై పెట్టిన తప్పుడు కేసును ఉప్పలపాడు గ్రామ సర్పంచ్‌తో పాటు ప్రజలందరూ ఖండిస్తున్నారని తెలిపారు. తనకు చెందిన భూముల్లో ప్రభుత్వ భూములు ఉన్నాయని మక్కిన మల్లికార్జునరావు ప్రస్తావించిన అంశంపై ఆయన స్పందిస్తూ అధికారంలో టిడిపి ఉందని సర్వే చేయించుకుని ప్రభుత్వ భూములు ఉంటే పేదలకు ఇచ్చేందుకు నేను సిద్ధంగా ఉన్నానని అన్నారు. ఎన్నికల సమయంలో టిడిపి ఇస్తానని చెప్పిన హామీలు ఇవ్వకపోయినా పర్వాలేదు కానీ వైసిపి నాయకులపై అక్రమ కేసులు బనాయించడం ఆపాలని ఆయన విజ్ఞప్తి చేశారు. సమావేశంలో వైసిపి నాయకులు పాల్గొన్నారు.

మండలంలో స్వాతంత్ర్య దినోత్సవ వేడుక

ప్రజాశక్తి-ముప్పాళ్ల

మండలంలో 78వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. మండల తహశీల్దార్ కార్యాలయం వద్ద తహశీల్దార్ భవానీ శంకర్, ఎంపిడివో పుట్టారెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించగా,పోలీసు స్టేషన్ వద్ద ఎస్ఐ హజరత్తయ్య ఆధ్వర్యంలో ప్రభుత్వ పాఠశాలల వద్ద ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు ఆధ్వర్యంలో, గ్రామ పంచాయతీల వద్ద సర్పంచ్‌లు, పంచాయతీ కార్యదర్శుల ఆధ్వర్యంలో స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ప్రభుత్వ పాఠశాల్లలో విద్యార్థులకు ఆటలపోటీలు, వ్యాసరచన, క్విజ్ పోటీలు నిర్వహించి బహుమతులు అందజేశారు.

ఘనంగా స్వాతంత్ర్యదినోత్సవ వేడుకలు

ప్రజాశక్తి - చిలకలూరిపేట

సామ, దాన, భేద, దండోపాయ మార్గాల ద్వారా కాంగ్రెస్ నడిపిన సమర తంత్ర ఫలంగా లభించిందే భారతదేశ స్వాతంత్ర్యం అని రాష్ట్ర కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి, చిలకలూరిపేట నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్‌ఛార్జి ఎం,రాధాకృష్ణ అన్నారు. గురువారం స్థానిక ప్రధాన కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో రాష్ట్ర కాంగ్రెస్ అధికార ప్రతినిధి గోవిందు శంకర్ శ్రీనివాస్ అధ్యక్షతన 78వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుక లు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు షేక్ కరిమూన్, యువ జన కాంగ్రెస్ నియోజకవర్గ ఉపాధ్య క్షులు అన్నపురెడ్డి ఈశ్వర్, చిలకా నాగరాజు ప్రధాన కార్యదర్శి కారుచోల స్వప్న కుమార్, ఈవూరి ఆంజనేయులు, మహిళా నాయకులు దావల సౌందర్య షేక్ షమ్మీ, ఎం.అలేఖ్య, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

ప్రజాశక్తి - సత్తెనపల్లి టౌన్: పట్టణంలో 19వ వార్డులోని ఎంపిపిఎస్ (హెచ్ఇ) పాశాలలో 78వ స్వాతంత్ర దినోత్సవ వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్ఎంసి చైర్మన్ ఊషారాణి జాతీయజెండానుఎగురావేశారు అనంతరం జెండా వందనం చేశారు. కార్యక్రమంలో పాఠశాల ప్రధాన ఉపాధ్యాయురాలు కె.భాగ్యలక్ష్మి, కౌన్సిలర్ అవ్వారు శ్రీనివాసరావు, మాజీ కౌన్సిలర్ కొత్రపు శ్రీనివాసరావు, గంజి శ్రీనివాసరావు, పాఠశాల కో ఆప్షన్ మెంబర్ డాక్టర్ కవిత తదితరులు పాల్గొన్నారు.

ప్రజాశక్తి - బెల్లంకొండ

న్యాచిట్యాల గ్రామ సచివాలయంలో సర్పంచ్ బాణావతు నరసింహనాయక్ ఆధ్వర్యంలో స్వాతంత్ర దినోత్సవ వేడుకలు నిర్వహించారు. వారు జాతీయ పతాకాన్ని ఆవిష్కరించి గౌరవ వందనం సమర్పించారు. ఈ వేడుకలలో సర్పంచ్ బాణావతు నరసింహ నాయక్, ఉపసర్పంచ్ మొర్రిమెకల నరసమ్మ హుస్సేన్, భూక్యా రామాంజనేయులు నాయక్, షైక్ సైదా, పంచాయతీ సెక్రటరీ బాల వసంతరావు, డిజిటల్ అసిస్టెంట్ సంకురాత్రి దీప్తి, మహిళా పోలీస్ ముద్ద మౌనిక, అంగన్వాడీ టీచర్స్, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

ప్రజాశక్తి-చిలకలూరిపేట: నారాయణ స్కూల్లో ప్రధానోపాధ్యాయులు కె.శేషగిరిరావు ఆధ్వర్యంలో స్వాతంత్ర్య దినోత్సవ వేడుక ఘనంగా నిర్వహించారు. ముఖ్యఅతిథి ఎమ్మెల్యే ప్రత్తిపాటి పుల్లారావు హాజరై జండా వందన చేశారు. ఈ కార్యక్రమంలో ఏజిఎం. లక్ష్మణ రెడ్డి, ఏఓ.స్వామి, ఉపాధ్యాయని, ఉపాధ్యాయులు, విద్యార్థులు, తల్లిదండ్రు లు తదితరులు పాల్గొన్నారు.

ప్రజాశక్తి-ఈపూరు: మండలంలోని తహశీల్దారు ఎ.నళిని, ఎంపిడిఓ ఎవి.రంగనాయకులు, పోలీస్ స్టేషన్లో ఎస్ఐ ఎం ఉమామహేశ్వరరావు, విద్యుత్ శాఖ కార్యాలయంలో ఏఈ ఎస్ గాంధీబాబు, స్థానిక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఎస్ఎంసి చైర్మన్ యయాతి రాజు, ఏపీ మోడల్ స్కూల్‌లో ప్రిన్సిపాల్ సునీల్ జాతీయ జెండాను ఎగురవేశారు. కార్యక్రమంలో జడ్పీహెచ్‌ఎస్ ప్రధానోపాధ్యాయులు ఎన్ రామకష్ణారెడ్డి, వ్యాయామ ఉపాధ్యాయులు, ఉపాధ్యాయులు, పల్నాడు జిల్లా టిడిపి అధికార ప్రతినిధి రాపర్ల జగ్గారావు, బెల్లంకొండ సైదులు, రాపర్ల మురళి పాల్గొన్నారు.

ప్రజాశక్తి - యడ్లపాడు: ఎంపిపి స్కూల్లో గురువారం స్కూల్ మేనేజ్మెంట్ కమిటీ చైర్మన్‌గా కొచ్చర్ల చందు ఆధ్వర్యంలో 78వ భారత స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. టిడిపి నాయకులు(సర్పంచ్) దేవరపు చౌదరి, మాజీ సర్పంచ్ చంద్రకళ రాజు కలిసి చైర్మన్ కొచ్చర్ల చందు, వైస్ చైర్మన్ శ్రావణ సంధ్యను శాలువతో సత్కరించి సన్మానించారు. అంతరం క్విజ్ పోటీలలో గెలుపొందిన విద్యార్థిని విద్యార్థులకు వాటర్ బాటిల్, స్నాక్స్ బాక్సులు, చైర్మన్, వైస్ చైర్మన్, చేతుల మీదుగా పంపిణీ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో వైస్ చైర్మన్ తుమ్మలగుంట శ్రావణ సంధ్య, గ్రామ టిడిపి నాయకులు దేవరపు చౌదరి, మాజీ సర్పంచ్ చంద్రకళ పాల్గొన్నారు. యడ్లపాడు లోని అమత్ సరోవర్ ట్యాంకు వద్ద స్వతంత్ర దినోత్సవ వేడుకలు నిర్వహించారు. జాతీయ జెండాను ఎగురవేసే వందన సమర్పణ చేశారు. మొక్కలు నాటారు. సర్పంచ్ కారుచోల హేమ, ఉప సర్పంచ్ గోనుగుంట్ల హరిబాబు,పంచాయతీ కార్యదర్శి శశికళ, ఉపాధి హామీ పథకం ఏపీఓ రామారావు, విద్యార్థులు పాల్గొన్నారు. యడ్లపాడు తహసీల్దార్ కార్యాలయంలో ఘనంగా స్వతంత్ర్య దినోత్సవ వేడుకలు.

ప్రజాశక్తి-ముప్పాళ్ల: మండలంలో 78వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. మండల తహశీల్దార్ కార్యాలయం వద్ద తహశీల్దార్ భవానీ శంకర్, ఎంపిడివో పుట్టారెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించగా, పోలీసు స్టేషన్ వద్ద ఎస్ఐ హజరత్తయ్య ఆధ్వర్యంలో, ప్రభుత్వ పాఠశాలల వద్ద ప్రధానోపాధ్యాయులు,ఉపాధ్యాయులు ఆధ్వర్యంలో, గ్రామ పంచాయతీ ల వద్ద సర్పంచ్‌లు, పంచాయతీ కార్యదర్శుల ఆధ్వర్యంలో స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు.ప్రభుత్వ పాఠశాల్లలో విద్యార్థులకు ఆటలపోటీలు,వ్యాసరచన,క్విజ్ పోటీలు నిర్వహించి బహుమతులు అందజేశారు.

ప్రజాశక్తి - వినుకొండ: 78వ స్వాతంత్ర దినోత్సవ వేడుకలు వైఎస్ఆర్సిపి కార్యాలయంలో ఘనంగా నిర్వహించారు. మాజీ ఎమ్మెల్యే బొల్లా బ్రహ్మనాయుడు జాతీయ జెండాను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా బొల్లా బ్రహ్మనాయుడు మాట్లాడుతూ ఎందరో స్వతంత్ర సమరయోధుల త్యాగఫలంగా మనకి ఈ స్వాతంత్రం వచ్చిందని, వారి ప్రాణ త్యాగాలకు ప్రతిఫలమే మనం ఈరోజు పీల్చుకునే స్వేచ్ఛ వాయువులని అన్నారు.అదేవిధంగా ఈరోజు రాష్ట్రంలో పరిపాలన చూస్తా ఉంటే ఏ విధమైన స్వేచ్ఛ స్వాతంత్రం ఉన్నట్లు అనిపించడం లేదని, ఈ ప్రభుత్వ వైఖరి ప్రజల స్వేచ్ఛ స్వాతంత్రాలను హరించే విధంగా ఉందని ఇది మంచి పద్ధతి కాదని ప్రజలను హింసించడమే పనిగా పెట్టుకోవడం సరికాదన్నారు. ఈ సందర్భంగా చిన్నారులకు మిఠాయిలు పంచిపెట్టారు. కార్యక్రమంలో వైసిపి నాయకులు పాల్గొన్నారు.

పలువురు అధికారులకు అవార్డుల ప్రదానం

సీఐ శోభన్ బాబుకు ప్రతిభా అవార్డు

ప్రజాశక్తి - వినుకొండ

పల్నాడు జిల్లా కేంద్రం నరసరావుపేట కోడెల శివప్రసాద్ జిల్లా క్రీడా ప్రాంగణంలో 78వ స్వాతంత్ర దినోత్సవ వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా వినుకొండ పట్టణ సర్కిల్ ఇన్‌స్పెక్టర్ యు.శోభన్ బాబు ఉత్తమ ప్రతిభ అవార్డును మంత్రి నాదేండ్ల మనోహర్ చేతులమీదుగా అందుకున్నారు.

ఉత్తమ ఎంపిడిఓగా సరోజినీదేవి

ప్రజాశక్తి - మాచర్ల రూరల్

ప్రజలకు అందుబాటులో ఉంటు సేవలు అందిస్తున్న మాచర్ల ఎంపిడిఓ సరోజినీదేవికి ఉత్తమ ఎంపిడిఓ ఆవార్డు లభించింది. గురువారం పల్నాడు జిల్లా కేంద్రం, నర్సరావుపేటలో నిర్వహించిన స్వాతంత్ర్యదినోత్సవం వేడుకలో మంత్రి నాదెండ్ల మనోహర్ చేతుల మీదుగా ఉత్తమ ఎంపిడిఓ ఆవార్డును ఆమె అందుకున్నారు. ఈ సందర్భంగా ఎంపిడిఓ సరోజినిదేవి మాట్లాడుతూ ప్రజలకు అందుబాటులో ఉంటూ ప్రభుత్వ సంక్షేమ పథకాలను అర్హులకు అందజేస్తున్నామన్నారు. ఇకనూ బాధ్యతగా ప్రభుత్వం తలపెట్టే కార్యక్రమాలను విజయవంతం చేస్తానని పేర్కొన్నారు. అనంతరం అవార్డు అందుకున్న ఆమెను పలువురు అభినందించారు. అలాగే సామాజికంగా చేస్తున్న సేవలను గుర్తించి దళిత బహుజన సంక్షేమ సేవాసంఘం రాష్ట్ర అధ్యక్షులు కుక్కమూడి ప్రసాద్‌కు మంత్రి మనోహర్ చేతుల మీదుగా ఆవార్డును అందించారు.

ఉత్తమ సేవాకు గంటా శ్రీనివాసరావు

ప్రజాశక్తి-ఈపూరు

పల్నాడు జిల్లా కేంద్రం నరసరావుపేట కోడెల శివప్రసాద్ జిల్లా క్రీడా ప్రాంగణంలో 78వ స్వాతంత్ర దినోత్సవ వేడుకలు నిర్వహించారు. ఈ వేడుకలో ఉమ్మడి గుంటూరు జిల్లా గ్రంథాలయ రికార్డ్ అసిస్టెంట్ గంటా శ్రీనివాసరావు ఉత్తమసేవా ప్రశంసాపత్రాన్ని మంత్రి నాదెండ్ల మనోహర్ చేతుల మీదుగా అందుకున్నారు.

ఉత్తమ ఉధ్యాన అధికారిగా ఎన్.సురేష్

ప్రజాశక్తి - విజయపురిసౌత్

78వ స్వాతంత్ర దినోత్సవ వేడుకలు సందర్భంగా పల్నాడు జిల్లా నరసరావుపేట నందు ఉత్తమ ఉద్యాన శాఖ అధికారిగా ఎన్ సురేష్ ఉత్తమ ప్రతిభ అవార్డును గౌరవ ఇన్‌ఛార్జి మంత్రి, నాదెండ్ల మనోహర్, జిల్లా కలెక్టర్ అరుణ్ బాబు చేతుల మీదుగా అందుకున్నారు. ఈ కార్యక్రమంలో ఎస్పీ కంచి శ్రీనివాసరావు, జాయింట్ కలెక్టర్ ఉన్నారు

జన చైతన్య సమితికి ప్రతిభా పురస్కారం

ప్రజాశక్తి - పెదకూరపాడు

జన చైతన్య సమితి వ్యవస్థాపక అధ్యక్షులు దాసరి విజయ్ బెన్నిబాబుకు ప్రతిభా పురస్కారం లభించింది. ఈ ప్రతిభా పురస్కారాన్ని గుంటూరు పోలీస్ పెరేడ్ గ్రౌండ్లో గురువారం 78వ స్వాతంత్ర దినోత్సవ వేడుకల్లో మంత్రి నారా లోకేష్, జిల్లా కలెక్టర్ ఎస్.నాగలక్ష్మిలు చేతుల మీదగా అందుకున్నారు. రాష్ట్ర మంత్రి లోకేష్ ద్వారా అవార్డును అందుకోవటం ఎంతో ఆనందంగా ఉందని ఈ అవార్డు మరింత బాధ్యతను పెంచిందని అన్నారు.

ఆర్మ్‌డ్ పోలీస్ రాఘవేంద్రకు ప్రశంసాపత్రం

ప్రజాశక్తి-మాచర్ల రూరల్:

మాచర్ల అర్బన్ పోలీస్‌స్టేషన్‌లో ఆర్మిడ్ పోలీస్ కానిస్టేబుల్‌గా విధులు నిర్వహిస్తున్న ఎం.రాఘవేంద్ర ఉత్తమ సేవా పురస్కారం లభించింది. మంత్రి నాదెండ్ల మనోహర్, జిల్లా కలెక్టర్ పి. అరుణ్‌బాబులు ప్రశంసాపత్రాన్ని అందించారు. రాఘవేంద్రను మాచర్ల పోలీస్ సిబ్బంది అభినందించారు.

వాడవాడలా మువ్వన్నెల రెపరెపలు

ప్రజాశక్తి - మంగళగిరి రూరల్

మంగళగిరిలోని నిర్మల ఫార్మసీ కళాశాలలో స్వాతంత్ర దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ట్రాన్స్పోర్ట్ డిపార్ట్మెంట్ డిజిపి ఆఫీస్ నుండి డి కోటేశ్వరావు, సిఐడిజిబి ఆఫీస్ నుండి వాసు, రెవరెండ్ డాక్టర్ యు శౌరీలు, రెవరెండ్ సిస్టర్ అగతా, కళాశాల కరస్పాండెంట్ రెవరెండ్ సిస్టర్ జి నిర్మల జ్యోతి, డాక్టర్ బి పాముల రెడ్డి పాల్గొన్నారు. ముఖ్య అతిథిగా హాజరైన డి.కోటేశ్వరావు జెండా వందనం చేసి విద్యార్థులను ఉద్దేశించి ప్రసంగించారు. కళాశాల కరస్పాండెంట్ సిస్టర్ జి నిర్మల జ్యోతి మాట్లాడుతూ భారత రాజ్యాంగం యొక్క గొప్పతనాన్ని, హక్కులను, బాధ్యతలను డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ రాజ్యాంగం ద్వారా తెలియజేసిన సమానత్వం, సామరస్యత, ఐక్యత మొదలగు లక్షణాలను విద్యార్థులు పెంపొందించుకోవాలని కోరారు. కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ బి పాముల రెడ్డి ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన వివిధ పోటీలలో పాల్గొన్న వారందరికీ శుభాకాంక్షలు తెలియజేశారు. విద్యార్థులచే ఏర్పాటు చేసిన సాంస్కృతిక కార్యక్రమాలు చూపరులను ఆకట్టుకున్నాయి.

మున్సిపల్ పాఠశాలలో విద్యార్థులకు చాక్లెట్ పంపిణీ చేస్తున్న జనసేన పార్టీ నాయకులు

ప్రజాశక్తి - మంగళగిరి

మంగళగిరి పట్టణంలో వాడవాడలా స్వాతంత్ర దినోత్సవ వేడుకలు గురువారం ఘనంగా జరిగాయి. మంగళగిరి తాడేపల్లి నగరపాల సంస్థ కార్యాలయంలో జాతీయ పతాకాన్ని కార్పొరేషన్ కమిషనర్ ఆలిం భాష ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ కమిషనర్ కే శకుంతల, కార్పొరేషన్ అధికారులు పాల్గొన్నారు. బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర కార్యాలయంలో జాతీయ పతాకాన్ని బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షులు కేసన శంకర్రావు ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో బీసీ సంక్షేమ సంఘం నాయకులు కే క్రాంతి కుమార్, ఏ నాగమల్లేశ్వరరావు, పీ మహేష్, కే స్వాతి, పి కిరణ్ తదితరులు పాల్గొన్నారు. పట్టణ పోలీస్ స్టేషన్లో, తాసిల్దార్ కార్యాలయం, మార్కెట్ కార్యాలయం, వివిధ ప్రభుత్వ, ప్రైవేట్ విద్యాసంస్థల్లోనూ , సిపిఐ, టిడిపి, పద్మశాలి బహుత్తమ సంఘం కార్యాలయంలో జాతీయ జెండాలను ఆవిష్కరించారు.

స్వాతంత్ర్య దినోత్సవాన్ని పురస్కరించుకొని మంగళగిరి బ్యాంక్ కాలనీలోని అప్పర్ ప్రైమరీ మున్సిపల్ పాఠశాల పిల్లలకు జనసేన పార్టీ మంగళగిరి నియోజకవర్గ నాయకులు తిరుమలశెట్టి కొండలరావు పండ్లు, చాక్లెట్లు పంపిణీ చేశారు.

ఉపకార వేతనాలు పంపిణీ చేస్తు సంకల్ప ఫౌండేషన్ సభ్యులు

ప్రజాశక్తి మంగళగిరి : మంగళగిరి ద్వారకానగర్ ఎస్ ఎల్ ఎం చైతన్య హై స్కూల్ లో 78వ స్వాతంత్ర దినోత్సవ వేడుకలు గురువారం ఘనంగా జరిగాయి. ఈ వేడుకకు ముఖ్య అతిథిగా విచ్చేసిన ఇంగ్లీష్ ఎక్స్పర్ట్ డి ఎస్ కె శర్మ జాతీయ జెండాను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా సంకల్ప ఫౌండేషన్ తరపున ఓ.వీరాంజనేయులు 16 మంది విద్యార్థులకు రూ.51,000 స్కాలర్‌షిప్‌గా అందజేశారు. కార్యక్రమంలో మహిళా మండలి చైర్మన్ వల్లభనేని వాణి, ఎస్‌ఎల్‌ఎం చైతన్య విద్యాసంస్థల డైరెక్టర్ ఎస్.బాలకృష్ణ, పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు ఎస్. సరళ కుమారి, సుభాషిని తదితరులు పాల్గొన్నారు.

పెదనందిపాడులో పారిశుధ్య కార్మికులకు సత్కారం

పెదనందిపాడు విద్యార్థుల విన్యాసాలు

ప్రజాశక్తి - పెదనందిపాడు రూరల్

మండలంలోని అన్ని కేంద్ర రాష్ట్ర ప్రభుత్వ కార్యాలయాల్లో స్వాతంత్ర దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. పిఏఎస్ కళాశాల నంది పాఠశాలలో పాలకవర్గ అధ్యక్షులు విశ్రాంత విజిలెన్స్ ఎస్పి కాళహస్తి సత్యనారాయణ జెండా ఆవిష్కరించారు జడ్పీ పాఠశాలలో కమిటీ చైర్మన్ ప్రసన్నకుమార్ జెండా ఆవిష్కరించగా దాత తేళ్ళ శివనాగేశ్వరరావు పాఠశాలలో 10వ తరగతిలో అధిక మార్కులు సాధించిన పేద విద్యార్థి బి సింహ నాయక్ కు 10. వేలునగదు బహుమతి షీల్డ్ అందజేశారు.

స్వాతంత్ర దినోత్సవ వేడుకల సందర్భంగా పెదనందిపాడు నాగులపాడు గ్రామాలలో సర్పంచులు దాసరి పద్మారావు, శ్రీలక్ష్మి పంచాయతి, సచివాలయ అధికారులు ఇఒ నాగయ్య, జెఎ సుధీర్, సాధిక్ తదితరులు స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా పారిశుధ్య కార్మికులను పట్టు శాలువాలతో ఘనంగా సత్కరించారు. అనంతరం పాఠశాలలో నిర్వహించిన ఆటల పోటీల్లో గెలుపొందిన విద్యార్థులకు బహుమతులను అందజేశారు.

దుగ్గిరాల పంచాయతీ కార్యాలయం వద్ద జెండా ఆవిష్కరిస్తున్న సర్పంచ్ కుషిభాయ్

విద్యుత్ ఇఇకి ఉత్తమ పురస్కారం

ప్రజాశక్తి తెనాలి

స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలలో భాగంగా ప్రతిభా పురస్కారాలు అందుకున్నవారిలో తెనాలి విద్యుత్ ఈఈ వి చిరంజీవి ఉన్నారు. గుంటూరు కలెక్టర్ కార్యాలయంలో జరిగిన వేడుకల్లో రాష్ట్ర మంత్రి నారా లోకేష్ చేతుల మీదుగా ఆయన ప్రతిభ పురస్కారం అందుకున్నారు. ఈ సందర్భంగా పలువురు విద్యుత్ ఉద్యోగులు, ఉద్యోగ సంఘాల నాయకులు ఆయనను అభినందించారు.

ప్రజాశక్తి - దుగ్గిరాల

స్వతంత్ర దినోత్సవ వేడుకలను మండలంలో ఘనంగా నిర్వహించారు. తాసిల్దార్ కార్యాలయంలో తాసిల్దార్ ఐ సునిత, పోలీస్ స్టేషన్లో ఎస్సై వెంకట రవి యార్డులో సెక్రటరీ ఎన్ శ్రీనివాసరావు పంచాయతీ కార్యాలయం వద్ద సర్పంచ్ బాణావతి ఖుషి బాయ్ జాతీయ జెండాలను ఎగరవేశారు. రైలు పేటలోని బోస్ బొమ్మ సెంటర్ వద్ద టీ కొట్టు యజమాని బుస ప్రసాద్ జాతీయ జెండాను ఎగురవేసి దేశభక్తిని చాటుకున్నాడు కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీకి చెందిన నాయకులు గూడూరు వెంకటరావు వెనిగడ్డ కృష్ణ ప్రసాద్ వల్లూరు నరసింహ రావు గద్దె శ్రీనివాస్వైసిపి నాయకులు బాణావతి వెంకటేశ్వర నాయక్ తదితరులు పాల్గొన్నారు..

తాడికొండ పంచాయతీ కార్యాలయంలో పారిశుధ్య కార్మికులకు సన్మానం

ప్రజాశక్తి - తాడికొండ : స్వాతంత్ర్య వేడుకల్లో భాగంగా తహశీల్దార్ కార్యాలయంలో తహశీల్దార్ నాసరయ్య జెండాను ఎగుర వేశారు. అనంతరం మాట్లాడుతూ స్వాత ంత్ర్య సాధాన కోసం అలుపెరుగని పోరాటం చేసిన మహనీయుల త్యాగాలను వృధా కాకుండా మహనీయుల ఆశయ సాధనకు ప్రతి ఒక్కరు పునరాంకితం కావాలన్నారు. మండలంలోని ప్రభుత్వ కార్యాలయాలు, స్కూళ్లు, ఎన్ జి రంగా వ్యవసాయ విశ్వావిద్యాలంలో జెండా ఎగుర వేశారు. పంచాయతీ కార్యాలయంలో పారిశుధ్య కార్మికులను సత్కరించారు.

ప్రజాశక్తి -తెనాలి

జండా ఎగురవేస్తున్న చైర్మన్ యనమల ఈశ్వర్

స్థానిక సుల్తానాబాద్, సుందరయ్య నగర్లో మార్త గ్రూప్ ఆఫ్ నర్సింగ్ విద్యాసంస్థల్లో స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. మార్తా గ్రూప్ విద్యా సంస్థల చైర్మన్ యనమల ఈశ్వర్ జాతీయ జెండా ఆవిష్కరించి, విద్యార్థులకు, అధ్యాపకులకు స్వాతంత్ర్య దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఈశ్వర్ మాట్లాడుతూ మన దేశం స్వేఛ్ఛ, స్వాతంత్ర్యాలు పొంద టానికి ఎందరెందరో జీవితాలు ధారపోసి, ప్రాణ త్యాగం చేశారని, ఆ మహానుభావులందరని మనస్ఫూర్తిగా స్మరిం చుకోవాలన్నారు. అనంతరం నర్సింగ్ విద్యార్థులు సాంస్కృ తిక కార్య క్రమాలు నిర్వహించారు. కార్యక్రమంలో చందన ఎడ్యుకేషనల్ అధ్యక్షురాలు యనమల గీత, విద్యా సంస్థల మేనేజర్ పి. గిద్యోను, అడ్మిని స్ట్రేటర్స్ టి. పాల్ రత్న ప్రకాష్, సి.హెచ్. కమలాకర్, ప్రిన్సిపాల్ పేరం ఆదిలక్ష్మి, అకౌంటెంట్ టివి దేవర్ధనరావు, దాసరి ప్రభాకర్, రమేష్, టిబి సూపర్వైజర్ రవికుమార్, ట్యూటర్స్ తరణి, ఎస్తేరు, దారా చంద్రకాంత్, రామకృష్ణ పాల్గొన్నారు.

ప్రజాశక్తి - మంగళగిరి

స్వతంత్ర దినోత్సవం సందర్భంగా శ్రీ పేద అనాధల మాత సేవా సంక్షేమ సంఘం ఆధ్వర్యం లో పి.జి.యం.చిల్డ్రన్స్ హోమ్ పిల్లలకు పండ్లు పంపిణీ చేశారు. కార్యక్రమంలో సంఘం ప్రధాన కార్యదర్శి చెన్ను బోయిన వెంకట నరసయ్య,కార్యదర్శి పేరం పూర్ణచం ద్రరావు, కోశాధికారి,యన్నం శివ నాగేశ్వరరావు, ధూపాటి తిరుపతి రాయుడు పాల్గొన్నారు.

ప్రజాశక్తి - మంగళగిరి

78వ స్వాతంత్ర దినోత్సవమును పురస్కరించుకొని మంగళగిరిలోని ఆరవ పటాలములో స్వాతంత్ర దినోత్సవ వేడుకలు ఘనంగా జరిగాయి. బెటాలియన్ అడిషనల్ కమాండ్ రామకృష్ణ జాతీయ జెండాను ఆవిష్కరించారు. అనంతరం మహాత్మా గాంధీ చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో బెటాలియన్ అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

దుగ్గిరాల తహశీల్దార్‌గా సునీత

ప్రజాశక్తి - దుగ్గిరాల

దుగ్గిరాల తాహశీల్దార్‌గా ఐ సునీత గురువారం పదవి బాధ్యతలు స్వీకరించారు. దాదాపు నాలుగు సంవత్సరాల క్రితం దుగ్గిరాలలో డిప్యూటీ తాసిల్దార్‌గా పని చేసిన ఆమె ప్రస్తుతం హైకోర్టులో లైజర్ అధికారిగాపని చేస్తూ బదిలీపై దుగ్గిరాలకు వచ్చారు. తాసిల్దార్ కార్యాలయంలో జరిగిన స్వతంత్ర దినోత్సవ వేడుకల్లో పాల్గొని జెండాను ఎగురవేసారు.

మంగళగిరి రూరల్ ఎస్‌ఐగా మధుసూదనరావు

ప్రజాశక్తి - మంగళగిరి రూరల్

మంగళగిరి రూరల్ రెండవ ఎస్సైగా మధుసూదన్ రావు నియామకం అయ్యారు. ఇప్పటి వరకు మంగళగిరి రూరల్‌లో ఎస్ఐ విధులు నిర్వహించిన కిషోర్ పల్నాడు జిల్లా నరసరావు పేటకు బదిలీ కాగా ఆయన స్థానంలో బి మధుసూధనరావు రెండవ ఎస్ఐ గా భాద్యతలు స్వీకరించారు.

నేడు మంగళగిరిలో అన్నా క్యాంటీన్ ప్రారంభం

ప్రజాశక్తి మంగళగిరి

మంగళగిరి పట్టణంలోని పాత బస్టాండ్ సెంటర్లో నూతనంగా ఏర్పాటు చేసిన అన్న క్యాంటీన్‌ను శుక్రవారం ఉదయం 7:30 గంటలకు ప్రారంభిస్తున్నట్లుగా టిడిపి నాయకులు తెలిపారు. కార్యక్రమంలో మంగళగిరి ఎమ్మెల్యే, రాష్ట్ర మంత్రి నారా లోకేష్ పాల్గొంటారని తెలిపారు.

టిడిపి నేత లాల్‌జాన్ బాషాకు నివాళి

ప్రజాశక్తి - మంగళగిరి

టిడిపి పొలిట్ బ్యూరో మాజీ సభ్యులు లాల్ జాన్ బాషా 11వ వర్ధంతి కార్యక్రమాన్ని మంగళగిరి పట్టణ మైనార్టీ నాయకుల ఆధ్వర్యంలో గురువారం మంగళగిరి నియోజకవర్గ కార్యాలయంలో నిర్వహించారు. నాయకులు లాల్ జాన్ బాషా చిత్ర పటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా పట్టణ మైనార్టీ సెల్ అధ్యక్షులు షేక్ సుభాని మాట్లాడుతూ లాల్ జాన్ బాషా పార్లమెంట్ సభ్యునిగా, రాజ్యసభ సభ్యునిగా ఉభయ సభల్లో మైనార్టీల సమస్యలపై జాతీయ స్థాయిలో తన వాణిని వినిపించి, వారి అభ్యున్నతికి విశేషంగా కృషి చేసినట్లు తెలిపారు. కార్యక్రమంలో మైనార్టీ నాయకులు, టీడీపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

నేడు గుంటూరులో 7 అన్నా క్యాంటీన్ల ప్రారంభం

ప్రజాశక్తి-గుంటూరు

పేదల ఆకలి తీర్చుటమే లక్ష్యంగా ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన అన్నా క్యాంటీన్‌లు గుంటూరు నగరంలో శుక్రవారం ఉదయం 7 గంటలకు ప్రారంభించనున్నట్లు నగర కమిషనర్ పులి శ్రీనివాసులు గురువారం ఒక ప్రకటనలో తెలియజేశారు. రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు గుడివాడలో నేడు అన్నా క్యాంటీన్‌ను లాంచనంగా ప్రారంభించిన తర్వాత ఇక్కడ కూడా ప్రజా ప్రతినిధులు, అధికారుల చేతులమీదుగా ప్రారంభం అవుతాయన్నారు. నగరంలో 7 ప్రాంతాలలో అన్నా క్యాంటీన్ల ఏర్పాటుకు చర్యలు తీసుకున్నామన్నారు. గుంటూరు పశ్చిమ నియోజకవర్గంలో పల్నాడు బస్టాండ్ వద్ద, చుట్టుగుంట, మిర్చియార్డ్, తూర్పు నియోజకవర్గంలో బస్టాండ్ వద్ద గల యన్.టి.ఆర్ సర్కిల్ వద్ద, నల్లచెరువు రిజర్వాయర్ వద్ద, ప్రత్తిపాడు నియోజకవర్గం పరిధిలోని డిటిసి ఆఫీసు వద్ద, నగరాలలోని ఐ.డి హాస్పిటల్ వద్ద క్యాంటీన్లను జిల్లా కలెక్టర్, స్థానిక ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీల ఆధ్వర్యంలో ప్రారంబోత్సవానికి ఏర్పాట్లు పూర్తయ్యాయన్నారు. ప్రతి అన్నా క్యాంటీన్‌లో ప్రభుత్వ నిర్దేశిత మెనూ ప్రకారం ఉదయం అల్పాహారం, మధ్యాన్నం, రాత్రి భోజనం కేవలం రూ.5లకే అందించనున్నట్లు చెప్పారు. అల్పాహారం ఉదయం 7.30 గంటలకు, మధ్యాన్న భోజనం 12.30 గంటలకు, రాత్రి 7.30 గంటలకు అందిస్తారన్నారు.

ఘనంగా పంద్రాగస్టు వేడుకలు

ప్రజాశక్తి-గుంటూరు

78వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు గుంటూరు నగరంలోని పలు విద్యాసంస్థల్లో ఘనంగా నిర్వహించారు.

హిందూ ఫార్మశీ కళాశాలలో..

స్థానిక అమరావతి రోడ్డులోని హిందూ ఫార్మసీ కళాశాలలో 78వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు ఘనంగా జరిగాయి. పరమ విశిష్ట సేవ మెడల్ గ్రహీత మేజర్ జనరల్ బొల్లిన వెంకటరావు పాల్గొని జాతీయ జెండా ఎగురవేశారు. కార్యక్రమానికి కళాశాల చైర్మన్ జూపూడి రంగరాజు అధ్యక్షత వహించారు. కళాశాల గౌరవ చైర్మన్ డాక్టర్ మన్నవ రాధాకష్ణ మూర్తి, సెక్రటరీ అండ్ కరస్పాండెంట్ డాక్టర్ ఎస్.మధుసూదనరావు, ప్రిన్సిపల్ డాక్టర్ ఎం.వి. నాగభూషణం తదితరులు పాల్గొన్నారు.

టిజెపిఎస్ కాలేజీలో...

స్థానిక టిజెపియస్ కళాశాలలో నిర్వహించిన స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల్లో కళాశాల సెక్రెటరీ అండ్ కరస్పాండెంట్ కె.వి.బ్రహ్మం పాల్గొని విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడారు. అనంతరం దేశభక్తి పాటలు, వ్యాస రచన, వక్తత్వం, చిత్రలేఖనం పోటీలలో విజేతలకు బహుమతులు అందించారు. 55 మీటర్ల జాతీయ జెండాతో కళాశాల ప్రాంగణంలో వందే మాతరం అనే నినాదాలతో ర్యాలీ నిర్వహించారు. కార్యక్రమంలో ట్రెజరర్ వి.కష్ణానంద్, టి.మోహన్ రవికుమార్, ప్రిన్సిపాల్స్ మేజర్ ఏబిపి మనోహర్, డాక్టర్ యస్.అనితా దేవి, ఎన్ఎస్ఎస్ జిల్లా అధికారి డాక్టర్ జె. వి. సుధీర్ కుమార్ పాల్గొన్నారు.

విజ్ఞాన్స్ యూనివర్సిటీలో..

వడ్లమూడిలోని విజ్ఞాన్ యూనివర్సిటీ, విజ్ఞాన్ లారా, ఫార్మసీ, జూనియర్ కళాశాలలో ఆధ్వర్యంలో స్వాతంత్ర్య దినోత్సవాన్ని నిర్వహించారు. కార్యక్రమంలో ముఖ్య అతిథిగా విజ్ఞాన్స్ వీసీ ప్రొఫెసర్ పీ.నాగభూషణ్ విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడారు. కార్యక్రమంలో రిజిస్ట్రార్ డాక్టర్ ఎంఎస్ రఘునాథన్ ప్రసంగించారు. అనంతరం డిబేట్, మాక్ పార్లమెంట్, క్విజ్, డ్రాయింగ్, హ్యాండ్ పేయింటింగ్, వక్తృత్వం, షార్ట్‌ఫిల్మ్‌లో పోటీల్లో విజేతలకు బహుమతులు అందజేశారు.కార్యక్రమంలో విజ్ఞాన్స్ చైర్మన్ డాక్టర్ లావు రత్తయ్య తదితరులు పాల్గొన్నారు.

అభ్యుదయ మహిళా కాలేజీలో..

స్థానిక లక్ష్మీపురంలోని అభ్యుదయ మహిళా డిగ్రీ కాలేజిలో స్వాతంత్ర్య దినోత్సవాన్ని పురస్కరించుకొని కాలేజి డైరెక్టర్ బిఎస్ఆర్కె.ప్రసాద్ జెండా ఆవిష్కరించి, విద్యార్థులకు స్వాతంత్ర్య దినోత్సవ ప్రాముఖ్యతను వివరించారు. విద్యార్థినులు దేశభక్తి గీతాలు ఆలపించారు. కార్య క్రమంలో ప్రిన్సి పాల్ బి.రోహిణి దేవి, పాల్గొన్నారు.

చలపతి కాలేజీలో...

లాంలోని చలపతి ఇంజినీరింగ్ కాలేజిలో నిర్వహించిన స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల్లో చలపతి విద్యా సంస్థల అధినేత వై.వి.ఆంజనేయులు జాతీయ జెండా ఎగురవేశారు. అనంతరం గాంధీ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళి అర్పించారు. కార్యక్రమంలో ప్రిన్సిపాల్ డాక్టర్ యం.చంద్రశేఖర్, డీన్ జె.లక్ష్మీనారాయణ పాల్గొన్నారు. విద్యార్థులు దేశభక్తి గీతాలు ఆలపించారు.

మలినేని కాలేజీలో..

పుల్లడిగుంటలోని మలినేని లక్ష్మయ్య మహిళా ఇంజినీరింగ్ కాలేజిలో స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల్లో కళాశాల డైరెక్టర్ డాక్టర్ డి.శ్రీనివాసకుమార్ జాతీయ జెండా ఎగురవేసి, విద్యార్థులను ఉద్దేశించి ప్రసంగించారు. విద్యార్థినుల సాంస్కృతిక కార్యక్రమాలు అలరించాయి. కార్యక్రమంలో ప్రిన్సిపాల్ డాక్టర్ జె.అప్పారావు, ప్రొఫెసర్ జె.కిషోర్‌బాబు తదితరులు పాల్గొన్నారు.

సెయింట్ ఆన్స్ డిగ్రీ కాలేజీలో..

గోరంట్లలోని సెయింట్ ఆన్స్ మహిళా కాలేజిలో స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు ప్రిన్సిపాల్ రెవ.సిస్టర్ సంధ్య అధ్యక్షతన నిర్వహించారు. ముఖ్య అతిథిగా రెవ.సిస్టర్ యాన్‌డేకుల హాజరై జాతీయ జెండా ఎగురవేసి, ప్రసంగించారు. అనంతరం వివిధ పోటీల్లో విజేతలకు బహుమతులు అందించారు.

కళ్లం కాలేజీలో..

కళ్లం ఇంజినీరింగ్ కాలేజిలో జాతీయ జెండాను ప్రిన్సిపాల్ డాక్టర్ బిఎస్‌బి రెడ్డి ఆవి ష్కరించి, విద్యార్థులను ఉద్దేశి ంచి ప్రసంగి ంచారు. కార్యక్రమంలో వివిద విభాగాల అది . పతులు, అధ్యాపకులు పాల్గొన్నారు.

సెయింట్ జోసఫ్స్ హైస్కూల్లో..

సెయింట్ జోసఫ్స్ గరల్స్ హైస్కూల్లో పూర్వ విద్యార్థి, సబ్ ట్రెజరీ ఆఫీసర్ బి.సుజాత పాల్గొని జెండావందనం చేశారు. విద్యార్థులకు వ్యాసరచన, వక్తృత్వ పోటీలు నిర్వహించి బ హు మ తు లు అందించారు.

గీతాంజలి హైస్కూల్‌లో..

ఏటిఅగ్రహారం, రామిరెడ్డి నగర్‌లోని గీతాంజలి హైస్కూల్‌లో స్వాతంత్ర దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. జాతీయ జెండాను స్కూల్ డైరెక్టర్ షేక్. హుస్సేన్ ఎగురవేసి, విద్యార్థులను ఉద్దేశించి ప్రసంగించారు. పాఠశాల ఆవరణలో విద్యార్థులు సాంస్కృతిక ప్రదర్శనలు ఇచ్చారు. కార్యక్రమంలో స్కూల్ హెచ్ఎం షేక్.శంషాద్‌భాను, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

జైన్ హైస్కూల్లో..

స్థానిక సంగడి గుంటలోని జైన్ హైస్కూల్లో నిర్వహించిన స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల్లో స్కూల్ డైరెక్టర్ డాక్టర్ మొహమ్మద్ మున్ను జాతీయ జెండా ఎగురవేశారు. విద్యార్థు లకు స్వాతంత్ర్యం కోసం ప్రాణాలర్పించిన త్యాగ ధనుల గురించి వివరించారు. అనంతరం వ్యాసరచన, చిత్రలేఖనం, వకత్వం తదితర పోటీల్లో ప్రతిభ చాటిన విద్యార్థులకు బహుమతులు అందించారు. కార్యక్రమంలో స్కూల్ ప్రిన్సిపల్ పి.కనకదుర్గ తదితరులు పాల్గొన్నారు.

కాటూరి పబ్లిక్ స్కూల్లో..

గుంటూరు రూరల్, లాల్‌పురంలోని కాటూరి పబ్లిక్ స్కూల్లో నిర్వహించిన స్వాతంత్ర దినోత్సవ వేడుకల్లో స్కూల్ డైరెక్టర్ కాటూరి వెంకటేశ్వరరావు, ముఖ్యఅతిథిగా డాక్టర్ వై.రవితేజ, డాక్టర్ కె.రామకృష్ణ ప్రసాద్ పాల్గొని స్వాతంత్ర సమరయోధుల చిత్రపటాలకు పూలమానులేసి నివాళులర్పించారు ఈ సందర్భంగా విద్యార్థులు వివిధ సాంస్కృతి కార్యక్రమాలు నిర్వహించారు.

ప్రజ్ఞ విద్యా సంస్థలలో..

స్థానిక నగరంపాలెంలోని ప్రజ్ఞ పాఠశాల ఆవరణలో ప్రజ్ఞా విద్యా సంస్థల సెక్రెటరీ, కరస్పాండెంట్ నాయుడు చక్రనాగ్ పాల్గొని జాతీయ పతాకాన్ని ఎగురవేశారు. విద్యార్థులు దేశభక్తి గీతాలను ఆలపించారు. కార్యక్రమంలో ప్రిన్సిపాల్ నాయుడు కోటేశ్వరరావు, ఉపాధ్యాయులు విద్యార్థిని, విద్యార్థులు పాల్గొన్నారు.

సుమేధా హైస్కూల్లో..

ఎన్‌జిజిఓ కాలనీలోని సుమేధా హైస్కూల్లో స్వాంత్రతంత్ర్య దినోత్సవ వేడుకలు ఘనంగా జరిగాయి. స్కూల్ డైరెక్టర్ మున్నంగి చంద్రశేఖర్‌రెడ్డి అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో ఇండియన్ ఆర్మీ రిటైర్డ్ కల్నల్ గద్దె వెంకట బదరీ శివశంకర్, ప్రముఖ హైకోర్టు న్యాయవాది నర్రా శ్రీనివాసరావు పాల్గొని జెండా వందనం చేశారు. సజ్జా జనార్ధనరావు పదో తరగతి ఫలితాల్లో ప్రతిభ చూపిన విద్యార్థులకు నగదు బహుమతి అందించారు.

బాలకుటీర్‌లో..

చౌడవరంలోని శ్రీ వెంకటేశ్వర బాలకుటీర్‌లో నిర్వహించిన స్వాతంత్ర దినోత్సవ వేడుకలలో డాక్టర్ ఎన్.మంగాదేవి పాల్గొని స్వాతంత్ర్య ఉద్యమ చరిత్రను విద్యార్థులకు వివరించారు. కార్యక్రమంలో జాయింట్ సెక్రటరీ జయశ్రీ, బాలకుటీర్ సిఏఓ. దుర్గారఘురామ్, ముఖ్య అతిథి, పూర్వ విద్యార్థి, పర్పుల్ టెక్నో సొల్యూషన్స్‌లో ఆపరేషన్స్ డైరెక్టర్ ఇందుర్తి బాజీబాబు, పూర్వ విద్యార్థి కె.యశ్వంత్ పాల్గొని ప్రసంగించారు. కార్యక్రమంలో ప్రిన్సిపల్స్ యం.డి. నస్రీన్, మల్లికార్జునరావు, వెంకటేశ్వరరావు, లక్ష్మీప్రసన్న తదితరులు పాల్గొన్నారు.

విజేత హైస్కూల్లో..

స్థానిక ఏటి అగ్రహారంలోని శ్రీవిజేత హైస్కూల్లో నిర్వహించిన స్వాతంత్ర దినోత్సవ వేడుకలలో స్కూల్ డైరెక్టర్ చెరుకూరి జాతీయ జెండా ఎగరవేశారు. అనంతరం పాఠశాల ఆవరణలో విద్యార్థిని, విద్యార్థులు పలు సాంస్కతిక కార్యక్రమాలు నిర్వహించారు. గెలుపొందిన విద్యార్థులకు బహుమతులను అందజేశారు ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

శ్రీ పూజిత హైస్కూల్లో...

స్తానిక పట్టాబిపురంలోని శ్రీ పూజిత హైస్కూల్లో స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల్లో పాఠశాల ప్రిన్సిపాల్ కంచర్ల పద్మావతి జాతీయజెండా ఎగురవేశారు. విద్యార్థులు దేశభక్తి గీతాలు ఆలపించి, నృత్యాలు చేశారు. మార్చ్‌ఫాస్ట్, పిరమిడ్స్, డ్రిల్ అలరించాయి. అనంతరం సమీపంలోని అనాధాశ్రమంలో పండ్లు పంచిపెట్టారు.

కన్న స్కూల్లో..

స్థానిక రైలుపేటలోని కన్నా ఇంగ్లీషు మీడియం హైస్కూల్లో స్వాతంత్ర్య దినో త్సవ వేడుకలు ఘనంగా జరిగాయి. కన్న విద్యా సంస్థల అధినేత కన్న మాస్టారు జెండావందనం చేసి, విద్యార్థులను ఉద్దేశించి ప్రసంగిం చారు.

భాష్యం హైస్కూల్లో..

స్థానిక భాష్యం బ్లూమ్స్ సెకండరీ క్యాంపస్‌లో నిర్వహి ంచిన స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల్లో భాష్యం చైర్మన్ భాష్యం రామకృష్ణ పాల్గొని జాతీయ జెండా ఎగురవేసి, ప్రసంగించారు. అనంతరం నూతనంగా ఎన్నికైన విద్యార్థి నాయకులతో ప్రమాణస్వీకారం చేయించారు. కార్యక్రమంలో బ్లూమ్స్ జెడ్ఈఓ వరలక్ష్మి, ప్రిన్సిపాల్ గిరిజారాణి, పాల్గొన్నారు.

సెయింట్ ఆన్స్ ఇంటర్ కాలేజీలో..

స్థానిక అమరావతి రోడ్డులోని సెయింట్ ఆన్స్ బాలికల జూనియర్, స్కూల్‌లో స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు ఘనంగా జరిగాయి. సెయింట్ ఆన్స్ ప్రొవిన్షియల్ సుపీరియర్ సిస్టర్ డాక్టర్ మేరీపాల్‌ట్రీజా జాతీయ జెండా ఎగురవేశారు. అనంతరం వివిధ పోటీల్లో గెలుపొందిన విద్యార్థులకు బహుమతులు అందించారు. కార్యక్రమంలో ప్రిన్సిపాల్ సిస్టర్ విమలమేరి, సిస్టర్ ఝాన్సీ, వైస్ ప్రిన్సిపాల్ యలమంద తదితరులు పాల్గొన్నారు.

ఎసిఎంఇ స్కూల్లో..

ఎసిఎంఇ స్కూల్లో నిర్వహించిన స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల్లో ఆలిండియా ప్రోగ్రెసివ్ ఫోరం స్టేట్ సెక్రెటరీ హనుమంతరెడ్డి పాల్గొని జాతీయ జెండా ఎగురవేశారు. చిల్డ్రన్స్ స్పేస్ క్లబ్ ఆఫ్ ఇండియా సెక్రెటరి శాంతమూర్తి విద్యార్థులను ఉద్దేశించి ప్రసంగించారు.